కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 365 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం ఏప్రిల్ 13, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

- ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు
- ట్వీట్ చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్12(తెలుగు వెలుగు):** తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని వివరాలు 2లో

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

- మాతృభూమికిసే చేసేందుకు శివాజీ స్ఫూర్తి రావాలి
- కేంద్రహోంమంత్రి అమిత్ షా



**ముంబై,ఏప్రిల్12(తెలుగు వెలుగు):** ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్య క్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహరాజ్‌ని మహా రాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, వివరాలు 2లో



## వనజీవి మృతికి ప్రధాని దిగ్భ్రాంతి

- సంతాపం తెలుపుతు ఎక్స్‌లో పోస్ట్

**న్యూఢిల్లీ,ఏప్రిల్12(తెలుగు వెలుగు):** పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. వివరాలు 2లో

## హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర

- హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ
- గౌలిగూడ నుంచి తాడ్బండ్ వరకు యాత్ర
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్
- తాడ్‌బండ్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా



## ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

- కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం
- విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్



## వనజీవి రామయ్య మృతికి పలువురు సంతాపం

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఇరు రాష్ట్రాల సిఎంలు



**హైదరాబాద్,ఏప్రిల్12(తెలుగు వెలుగు):** వనజీవి రామయ్య మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మరణ వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మాజీ సిఎం కెసిఆర్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతి లేనిదే మనుగడ లేదని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన అని చెప్పారు. వ్యక్తిగా మొక్కలు నాటి సమాజాన్నే ప్రభావితం చేసిన వ్యక్తి రామయ్య అన్నారు. ఆయన మరణం సమాజానికి తీరని లోటు- అని పేర్కొన్నారు. రామయ్య సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శమన్నారు. వివరాలు 2లో



## దేశంలో ఉగ్రదాడులు జరిగే ప్రమాదం

రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక

## జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

- ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
- గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య




**తిరుపతి,ఏప్రిల్12(తెలుగు వెలుగు):** జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో వివరాలు 2లో

## బిఆర్‌ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు..?

- పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్‌ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,12(తెలుగు వెలుగు):** 2025 సంవత్సరం బీఆర్‌ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి వివరాలు 2లో



## దమ్ముంటే ఆ ఎంపి ఎవరో చెప్పండి

- కెటిఆర్‌కు ఎంపి డికె అరుణ సవాల్



**విజయవాడ,12(తెలుగు వెలుగు):** సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతోంది.. మాజీ మంత్రి కేటీఆర్ ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీపై ఆరోపణలు గుప్పించారు.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూనే.. ఓ బీజేపీ ఎంపీకి వివరాలు 2లో

# కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీ–÷–వట్ చివర్లో, 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!' అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని – అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

# వనజీవి మృతికి ప్రధాని దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. లక్షలాది మొక్కలు నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ రాసుకొచ్చారు.

# దమ్ముంటే ఆ ఎంపి ఎవరో చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

కూడా సంబంధం ఉందని కామెంట్ చేశారు.. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్ కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి కదా అని సవాల్ చేశారు.. ఎవరి గురించి మాట్లాడాడో చెప్పకుండా... ఒక ఎంపీ అని గాలివార్త చెప్తే సరిపోదు కదా. అని నిలదీశారు.. దక్షిణాదిపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ పెట్టింది.. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో విజయవంతంగా ఎనిమిది మంది ఎంపీలు గెలిచాం... ఆంధ్రాలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారన్న డీకే అరుణ.. ఆంధ్రలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది... తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతుందన్నారు.. ఏపీలో కూడా మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ ఒక్కటే కాబట్టి... తమిళనాడులో జరిగిన స్టాలిన్ సమావేశానికి వెళ్లారని విమర్శించారు.. తమిళనాడులో తండ్రీ కొడుకులే ఉండాలనుకుంటున్నారు కాబట్టి.. ఏదేదో కామెంట్ చేస్తున్నారు అంటూ ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు..

# తనిఖీల్లో హాష్ ఆయిల్ పట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్12(తెలుగు వెలుగు):** నగరంలో రాచకొండ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా హాష్ అయిల్‌ను పట్టుకున్నారు. హాష్ అయిల్‌ను తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు– భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు. ఇద్దరి వ్యక్తుల దగ్గరి నుంచి హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా నుంచి హైదరాబాద్‌కు హాష్ అయిల్‌ను వాహనంలో తరలిస్తున్న సమయంలో పట్టుకున్నారు. దీనివిలువ రూ. 80 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

# శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్‌కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు. 12ఏళ్ల బాలుడు సింధు నుండి కన్యాకుమారి వరకు కాషాయ జెండాను ఎగురవేస్తానని ప్రమాణం చేశాడు. నేను చాలా మంది వీరుల జీవిత చరిత్రలను చదివాను, కానీ అజేయమైన సంకల్ప శక్తి, గొప్ప వ్యూహం, ఈ వ్యూహాన్ని విజయవంతం చేయడానికి సమాజంలోని ప్రజలందరినీ ఏకం చేయడం ద్వారా, మరాఠాలు అపజయం లేని సైన్యాన్ని నిర్మించారు. వారు మొఘల్ సామ్రాజ్యాన్ని నాశనం చేశారు. వారి పోరాటం ఫలితంగా దేశం రక్షించబడింది, భాష రక్షించబడింది. స్వాతంత్య్రం తర్వాత, మనం ప్రపంచంలోనే ఉన్నతంగా నిలుస్తున్నాం' అని అమిత్ షా అన్నారు. నేడు హిందవి స్వరాజ్ కోసం బలమైన సంకల్పం ఏర్పడిందని, భారతదేశం స్వాతంత్యం÷–ర వచ్చి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి ప్రపంచంలోనే తొలిస్థానలో ఉంటామని ఆయన అన్నారు.

# హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర

- హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ
- గౌలిగూడ నుంచి తాడ్బండ్ వరకు యాత్ర
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్
- తాడ్‌బంద్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా

**హైదరాబాద్,ఏప్రిల్12(తెలుగు వెలుగు):** గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహ భరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ



సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలి గూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే... గత మ్యాచ్‌లో చైన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మరింది.

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

(మొదటి పేజీ తరువాయి)

'ఒకే దేశం– ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో బట్టలు చింపుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచించారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లుకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.

# వనజీవి రామయ్య మృతికి పలువురు సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

వనజీవి రామయ్య మరణం పట్ల భారాస అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పచ్చదనం పరిరక్షణ కోసం వనజీవి చేసిన కృషిని స్మరించారు. ఆయన మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందన్నారు. పర్యావ రణం కోసం ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని వివరించారు. హరితహారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన అందించిన సహకారం గొప్పదన్నారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామయ్య మరణ వార్త తెలిసి తీవ్ర విచారానికి లోనైనట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. పచ్చదనం ప్రాధాన్యత చెప్పిన రామయ్య నేటితరానికి ఆదర్శమని చెప్పారు. ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటు–న్నట్లు చెప్పారు. వనజీవి రామయ్య మరణం బాధాకరమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే సందేశమే ఆయన జీవిత సారాంశమని పేర్కొన్నారు. చెట్ల ఆవశ్యకత చెప్పిన రామయ్యే నిజమైన పర్యావరణ యోధుడని పేర్కొన్నారు. వనజీవి రామయ్య చూపిన మార్గం భావితరాలకు ప్రేరణ అని వివరించారు. పర్యావరణం కోసం జీఇతాంతం తపించిన వ్యక్తి వనజీవి రామయ్య అని ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన మరణం వృక్షరక్షణకు పాటుపడుతున్న వారికి తీరని లోటన్నారు. పెద్దగా చదువుకోకున్నా ప్రకృతిని ఆస్వాదించి, పరిరక్షించేందుకు చూపిన మార్గం అనుసరణీయమని అన్నారు. మనమంతా మొక్కలు నాటుతూ ముందుకు సాగడమే ఆయనకు అందించే నివాళి అని పవన్ కళ్యాణ్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు..?

(మొదటి పేజీ తరువాయి)



ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు. బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు– రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ–ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ–ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ. 170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

# ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

- కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం
- విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఏప్రిల్12(తెలుగు వెలుగు):** ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టులో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ పక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కేటీ–ఆర్ నోటికొచ్చినట్లు–గా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీ–జీఐఐసీకి ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు– కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీ–జీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీ–జీఐఐసీలో పడ్డాయని వివరించారు. ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీ–ఆర్ చేసిన వ్యాఖ్యలతో.. కంచ గచ్చిబౌలి భూములు.. హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

# దేశంలో ఉగ్రదాడులు జరిగే ప్రమాదం

- రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక



**న్యూఢిల్లీ,ఏప్రిల్12(తెలుగు వెలుగు):** దేశంలో ఉగ్రదాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరిం చాయి. ఈ మేరకు రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని సూచించాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. రెండు చోట్ల రైల్వే స్టేషన్‌లోకి చొరబడి రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. వక్ఫ్ చట్టం వ్యతిరేకంగా అల్లర్లు సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నా.. దీని వెనుక కుట్ర దాగి ఉన్నట్లు–గా గవర్నర్ ఆనంద్ బోస్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఇప్పటికే పోలీసులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. ఉగ్రవాదులు నదీమార్గాల ద్వారా దేశంలోకి చొరబడ వచ్చని నిఘా వర్గాలు తెలిపాయి. ముంబై దాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ఢిల్లీకి తీసుకొచ్చాక.. నిఘా వర్గాలు హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోని బోర్డర్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా.. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో ఒక సైనికుడు కూడా అమరుడయ్యాడు. నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. ముంబయి ఉగ్రదాడి కీలక కుట్రదారు తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం. 2008 నవంబర్ 26న 10మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని.. సీఎస్‌ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణహోమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అప్పటి యాంటీ– టె–ర్రరిజం స్క్వాడ్ (ఏటీ–ఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరుల య్యారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి.

# రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి: గొంగిడి సునీత



**భువనగిరి,ఏప్రిల్12(తెలుగు వెలుగు):** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాజేపట మండల కేంద్రంలో మాట్లాడుతూ... ఎలకుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గులాబీ శ్రేణులు దండుగా కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సట్టు– తిరుమలేశ్, సెక్రటరీ భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, ఠాగూర్ ప్రమోద్ సింగ్, ఎర్రగోకుల జస్వంత్, గోపగాని యాదగిరి గౌడ్, బెడిదే వీరేశం, కట్కం స్వామి, ఏమ్మా భాస్కర్, గొల్లూరి శ్రీకాంత్, షాగర్ల పరమేశ్, గోపగాని శ్రీనాథ్, గంధమల సురేశ్, అబ్దుల్, ఆబిద్ పాల్గొన్నారు.



హిందూ ధర్మ పరిరక్షణ సమితి జిన్నారం మండలశాఖ ఆధ్వర్యంలో జరిగినటువంటి వీర హనుమాన్ జయంతి ఉత్సవ ఊరేగింపు ఘనంగా జరిగింది జిన్నారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన యువత జిన్నారం మండల కేంద్రం లో గల హనుమాన్ మందిరంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం జిన్నారం, పెద్దమ్మ గూడెం, ఉట్ల, మంగంపేట, జంగంపేట, గ్రామాలలో శోభయాత్ర నిర్వహించి హనుమాన్ మందిరం జిన్నారంలో ముగించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క యువతకు పేరుపేరునా ధన్యవాదములు జై శ్రీరామ్ జై హనుమాన్





శ్రీ వీర హనుమాన్ జయంతిని పురస్కరించుకొని..సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. హాజరైన మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, వెంకన్న, నరసింహారెడ్డి, హనుమాన్ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# విజయవాడలో ఉత్తమ జర్నలిస్టులకు అవార్డులు

జర్నలిస్టులకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వీ రమణ విజయవాడలో రెండు తెలుగు రాష్ట్రాల ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు 2025 అందించే కార్యక్రమానికి సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ విచ్చేశారు.. కళా తోరణంలో ఉన్న తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన జర్నలిస్టులకు అభివాదం చేస్తూ ఆయన వేదిక వద్దకు ముందుకు సాగడం విశేషం.



# బ్రస్సెల్స్‌లో భారత విద్యార్థి ప్రాతినిధ్యం

● యూరోపియన్ పార్లమెంట్‌లో రెండురోజుల పాలిసీ డెబేట్‌లో పాల్గొన్న మొహమ్మద్ రెహ్మాన్ ● షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కెపి కుమారుడు మహమ్మద్ రెహ్మాన్





**షాద్ నగర్ :** బ్రస్సెల్స్, బెల్జియం, పారిస్, ఫ్రాన్స్ – ఏప్రిల్ 2025 ప్రముఖ యూరోపియన్ బిజినెస్ స్కూల్ అయిన ఈ.ఎస్.సి.పి బిజినెస్ స్కూల్ లో మాస్టర్స్ ఇన్ మేనేజ్మెంట్ చదువుతున్న భారత విద్యార్థి, రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) మొహమ్మద్ రెహ్మాన్, ఇటీవల యూరోపియన్ పార్లమెంట్ లో నిర్వహించిన ప్రత్యేకమైన డిజైనింగ్ యూరోప్ సెమినార్ లో గౌరవప్రదంగా పాల్గొన్నారు. ఈ సెమినార్‌లో రెహ్మాన్, గ్రీస్ దేశానికి చెందిన ప్రతినిధిగా, యూరోపియన్ పీపుల్స్ పార్టీ (ఈ పీపీ) సభ్యునిగా బడ్జెట్ కమిటీలో చురుకుగా పనిచేశారు.ఈ రెండు రోజుల సెమినార్‌లో, అతను యూరోపియన్ యూనియన్ ఎదుర్కొంటున్న ఆర్థిక, సాంకేతిక సమస్యలపై చర్చలు జరిపి, అభిప్రాయాలను తెలియజేశారు. విద్యార్థులకు అసలైన పాలన అనుభూతిని కలిగించే ఈ కార్యక్రమాన్ని ప్రపంచంలో ఏకైక బిజినెస్ స్కూల్‌గా ఈ.ఎస్.సి.పి (ఫ్రాన్స్) నిర్వహించడమే విశేషం.'ఇది సాధారణ సెమినార్ కాదు – మహమ్మద్ రెహ్మాన్ మేము పాఠాల్లో చదివేది చేయనంతంగా అనిపించిన అనుభవం ఇదని భారత విద్యార్థి మహమ్మద్ రహమాన్ తెలిపారు. యూరోపియన్ పార్లమెంట్‌లో రెండు రోజులు పనిచేయడం కలలాంటిదే," అని రెహ్మాన్ చెప్పాడు. ఈ.ఎస్.సి.పి తమ ఆరు క్యాంపసుల (పారిస్, లండన్, మాడ్రిడ్, టూరిన్, బర్లిన్, వార్సా) విద్యార్థుల ప్రయాణం మరియు వసతి ఖర్చులను భరించి, వారందరినీ ఒకచోట చేర్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. మొదటి సెమిస్టర అనంతరం వేర్వేరు దేశాలకు వెళ్లిన సహచర విద్యార్థులతో తిరిగి కలవడమన్నది రెహ్మాన్‌కు ఒక సంతోషకరమైన అనుభవంగా నిలిచిందని అక్కడ మీడియాకు చెప్పుకొచ్చారు..




పటాన్చేరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మునిస్పలిటీలో మాజీ జడ్పీటీసీ కోలన్ బల్ రెడ్డి గారి ఇంటి వద్ద ఈ నెల 27వ తేది జరగనున్న చలో వరంగల్ ఎల్కతూర్తి లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను ప్రారంభించిన పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారి తో కలిసి బాలాగౌని సాయిచరణ్ గౌడ్ పాల్గొన్నారు. BRS పార్టీ పెట్టి 24 సంవత్సరాలు పూర్తయి 25వ సంవత్సరాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమం తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి రెడ్డి ,బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్,రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, జిన్నారం మండలం అధ్యక్షుడు రాజేష్,యూత్ నాయకులు , మాణిక్ యాదవ్, మాజీ ఏం.పి.టి.సి లు,మాజీ సర్పంచులు,బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధించాలి అందుకోసం నిమ్న వర్గాలు ఐక్యమత్యం కావాలి

● ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ● గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ ఆలోచన పండగ ర్యాలీ



**జోగులాంబ గద్వాల్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ ఆలోచన పండుగ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ప్రజలు ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంజీవ్ మహారాజ్ మాట్లాడుతూ ఓటు హక్కును తల్లి తండ్రిలా అక్క చెల్లెల అన్నదమ్ముల్లా భావించాలి ఓటు హక్కు ద్వారానే మనకు అంబేద్కర్ అవకాశాలు కల్పించారు అభివృద్ధి అవుతమని అన్నారు ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వలెనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు హక్కులు ఇవ్వబడినయని సంక్షేమం అందుతుందని ప్రతి ఒక్కరికి సమన్యాయంగా భారత రాజ్యాంగం అందించాడని సేవలు దేశానికి విలువైనయని సర్వహక్కులు ధార పోసి తను త్యాగమూర్తి అయ్యాడని వారి చెప్పిన దారి వారు చెప్పిన ఆలోచన మనకు సంక్షేమాన్ని అధికారం ఇస్తుందని ఓటు హక్కు నిబద్ధతగా నిజాయితీగా మన ప్రయోజనాల కోసం వేసుకోవాలని ప్రతి ఒక్కరూ తమ వాటాను అడగాలని అన్నారు మన హక్కులు భద్రతగా ఉండాలంటే నిత్యం అప్రమత్తమై ఉండాలని అన్నారు అఖిల పక్ష కమిటీ కమిటీ జిల్లా అధ్యక్షులు నాగర్ దొడ్డి వెంకట రాములు మాట్లాడుతూ బావ స్వేచ్ఛ ప్రకటనను జిల్లాలో హరించి వేస్తున్నారని బావ చేర్చే ప్రకటన భారత రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఉన్నదని దానిని కాల రాయడం కరెక్ట్ కాదన్నారు భారత రాజ్యాంగం కాపాడుకుంటేనే దళితులు బహుజనులు అట్టడుగు వర్గాలందరూ రాజ్యం మీదకి వచ్చే అవకాశం ఉంటుందని రాజ్యాంగం కాపాడడం ద్వారానే మన బతుకులు మారుతాయని అన్నారు మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి గ్రామంలో అంబేద్కర్ ఆలోచన పండుగ కార్యక్ర మాన్ని చేయాలని అన్నారు దళిత బహుజనలంతా ఐక్యమత్యంతో అంబేద్కర్ చూపిన దారిలో నడవాల ని అన్నారు అంబేద్కర్ ఆశయాలను ఆలోచన విధానాన్ని మనం పరిశీలించాలని అన్నారు అంబేద్కర్ ఆలోచన విధానమే మన బతుకులు మారుస్తాయని అన్నారు కార్యక్రమా నిర్వాహకులు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్, గద్వాల మండల అధ్యక్షుడు పూడూరు మహేష్, ప్రధాన కార్యదర్శి మార్లభీడ్ సుధాకర్, మేళ్ళచెరువు సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రాజ్, ఏసు రాజ్, దాసన్న, విజయ్, గట్టు మండల అధ్యక్షుడు బల్గేర మోజేష్, ఐజ మండలం ఇంచార్జ్ పులికల్ అశోక్, ఉప్పల హన్మన్న,ప్రవీణ్, బల్గేర ప్రతాప్, విఠలాపురం కృష్ణంరాజు, విఠల్పాపురం రమేష్, పుట్ట ప్రసాద్, ప్రసంగి,కార్యక్రమంలో,సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, పాల్గొన్నారు.

# శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు.....

● పలు ఆలయాల్లో అన్నదానాలు.... ● ఘనంగా శోభయాత్రలు....








**పటాన్చెరు:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు పట్టణ పరిధిలో హనుమాన్ ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. పటాన్చెరులోని... పంచముఖి హనుమాన్ టెంపుల్, చైతన్య నగర్ కాలనీ, ప్రభు గుడి, నాయకోటి బస్తి, గౌతమ్ నగర్, శాంతినగర్ లో జరిగిన కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి పాల్గొన్నారు. అనంతరం బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా దారి పొడవునా భజనలు, జై శ్రీరామ్ నినాదాలతో వీధులన్నీ మార్మోమోగాయి. భారీ ఎత్తున యువకులు బైక్‌లపై, కాషాయపు జెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు. బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీనీ, పంచముఖ హనుమాన్ గుడి నుంచి, గౌతమ్ నగర్ గుడి వరకు ర్యాలీ తీశారు.ఈ సందర్బంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ....హిందూ బంధువులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగల్లో హనుమాన్ జయంతి కూడా ఒకటనీ, రామ భక్తుడ్ని మనసారా పూజిస్తే.. అన్ని రకాలుగా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకమనీ, హనుమంతుని జన్మోత్సవం వైశాఖ శుద్ధ దశమి నాడు జరుపుకుంటారనీ..ఈ రోజున హనుమాన్ భక్తులు రోజంతా ఉపవాసముండి, హనుమన్ చాలిసా పఠనం, రామనామ జపం చేస్తారనీ, హిందూ పురాణ కథల ప్రకారం పుంజికస్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించెననీ, కేసరి అనే వానరవీరుడు ఆమెను పెళ్ళాడనీ, వారు సంతానము కొరకు భక్తితో శివుని ఆరాధించిరనీ, ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, శోభాయాత్ర నిర్వహించే సమయంలో.. ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే నినాదాలు చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని,బజరంగ్‌దళ్ నాయకులతో పాటు స్థానిక ప్రజలు, భక్తులు, టీమ్ సభ్యులు శ్రీరామ్, రాకేష్, అత్తర్, రాజేష్, రిషిల్, మనోజ్, విక్కీ, ఆదిత్య, రమేష్, పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ నిబంధనలను సవరించాలి

● అధికారుల అలసత్వం వల్లే ప్రొహిబిటెడ్ జాబితాలో ప్రైవేట్ భూములు

సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు

● తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్

**(సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 12 ):** రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ నిబంధనలను సవరించి ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ చేయించుకునేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు బఫర్ జోన్ ను 30 మీటర్ల నుండి 200 మీటర్ల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల ఎన్నో ఏళ్ల క్రితం స్థలాలు కొనుక్కున్న వాటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పై పునర్ ఆలోచించి పాత నిబంధనలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ ప్రజలకు పెనుబారంగా మారిందని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. గతంలో ఆన్లైన్లో ప్లాట్ లకు ఎల్ ఆర్ ఎస్ కోసం 10,000 రూపాయలు చెల్లించిన నేడు ఆన్లైన్లో ఆప్షన్లు లేకపోవడంతో ఎంతోమంది తీవ్ర మనోవేదన గురవుతున్నారన్నారు. గతంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, నీటిపారుదల శాఖల అధికారులు, అలసత్వం సమన్వయ లోపం తో పట్టా భూములు అయినప్పటికీ ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్నాయంటూ ఆన్లైన్లో పొరపాటుగా నమోదు చేశారు. వారి తప్పిదం వల్లనే నేడు చాలామంది ప్లాట్ యజమానులు తలలు బాదుకుంటున్నారు. రాయితీ రాకున్నప్పటికీ పూర్తి ఫీజు చెల్లించేందుకు కొందరు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆన్లైన్లో తప్పుగా నమోదు కావడంతో ఎల్ ఆర్ ఎస్ నోచుకోవడం లేదు. అని వీరస్వామి గౌడ్ చెప్పుకొచ్చారు. ప్రభుత్వ అధికారుల తప్పిదం వల్లనే ఆన్లైన్ లో ప్రైవేటు భూములు కూడా నిషేధిత భూముల జాబితాలో రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీవోను సవరించాలని కోరారు. 2020 నుంచి 2024 వరకు పట్టా పాస్ బుక్ నుంచి రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్ల కు ఎల్ ఆర్ఎస్ కట్టుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించాలి అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ప్రస్తుతం ఎల్ఆర్ఎస్ ఆన్లైన్ లో సర్వర్ మొరాయించడంతో గంటల తరబడి ప్రజలకుఎదురుచూపులు తప్పడం లేదన్నారు.రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ పట్టణ కార్యదర్శి బానోతు జానీ నాయక్ పట్టణ కార్యదర్శి గిరీశం అయితే గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ పట్టేటి కిరణ్ పట్టణ సహాయ కార్యదర్శి సారంగ కోటేష్ అవినాషూ పాల్గొన్నారు.



# నేను జర్నలిస్టుగా పనిచేశా..!

- సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ
- "బహుముఖ ప్రజ్ఞాశాలి" విభాగంలో షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషాకు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు
- జర్నలిస్ట్ కెపికి అవార్డుతో పాటు నగదు పురస్కారం
- జర్నలిస్టులకు భాషపై పట్టు ముఖ్యం
- ఇతరులకు నష్టం కలిగించే వార్తలను సరిచూసుకోవాలి
- జర్నలిస్టు సంఘాలు ఎక్కువయ్యాయి - విలువలు తగ్గాయి
- ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై ఆవేదన
- విషయ పరిజ్ఞానం లేకుండా వార్తలను ప్రసారం చేయొద్దు
- కన్నుల పండుగగా సాగిన ఉత్తమ జర్నలిస్టు అవార్డులు - 2025 ఉగాది పురస్కారాలు









నేను ఒకప్పుడు జర్నలిస్టునే.. మీడియా రంగం గురించి నాకు అనుభవం ఉంది.. మీడియా రంగంలో ఉన్న ఇబ్బందులు ఇతర అంశాల పట్ల అవగాహన ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కేంద్రంలో గల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024- 25 సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సుమారు వందమంది జర్నలిస్టులకు 34 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు ఉగాది అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు వార్త దినపత్రిక పాత్రికేయులు ఎండి ఖాజాపాషా (కేపీ)కు బహుముఖ ప్రజ్ఞాశాలి విభాగంలో 2024- 2025వ సంవత్సరానికి గాను ఉగాది ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ చేతులో మీదుగా అందుకున్నారు. శాలువాతో సత్కరించి మెమొంటోతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ మాట్లాడుతూ.. 1980 దశకంలో తను విజయవాడలో తన డిగ్రీ చదువు పూర్తి చేసుకున్నాక పాత్రికేయునిగా పనిచేశానని గుర్తు చేశారు. ఆరోజుల్లో ఓ పదిమంది పాత్రికేయులు మాత్రమే ఉండేవారని, జర్నలిస్టులు కొంత ఆత్మ విమర్శ చేసుకోవాలని, తను నిర్మొహమాటంగా కొన్ని విషయాలను చెబుతానని ఎన్వి రమణ పేర్కొన్నారు. ఇప్పటి పరిస్థితుల్లో లెక్కపెట్టలేనంతమంది జర్నలిస్టులు అయ్యారని అన్నారు. అప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా లేదని ఇప్పుడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ అదే విధంగా సోషల్ మీడియా ఉన్నాయని పేర్కొన్నారు. జర్నలిస్టులు తక్కువగా ఉన్న సమయంలోనే మీడియా రంగానికి ఎక్కువగా గౌరవం ఉండేదని పేర్కొన్నారు. నేడు ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా రావడంతో వాస్తవాలు తెలుసుకోకుండానే వార్తలు బ్రేకింగ్ న్యూస్ ప్రసారం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు తెలుగు భాష పై పట్టు ప్రధానమని అన్నారు. ప్రస్తుత తరుణంలో జర్నలిజం అనేక విమర్శలు ఎదుర్కొంటుందని వాటిని అధిగమించాలని గుర్తు చేశారు. జర్నలిజం విలువలు తగ్గడానికి కారణం అందరిని అన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యత లేకపోవడం సంఘాలు పెరగడం వీటికి దారితీస్తుందని తన అభిప్రాయాన్ని ఖరాఖండిగా చెప్పారు. అందరూ ఏకతటిపైకి వచ్చి ఒక సంఘాన్ని పెట్టుకొని అందరికీ బాధ్యతగా గుర్తింపు కార్డులు జారీ చేసి సమస్యలపై ముక్తకంఠంతో పోరాడితే సాధించలేనిది అంటూ ఏమీ లేదని ఎన్వి రమణ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. వార్తలు ఎవరిపైన అయిన రాసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమ వార్తల వల్ల ఇతరులకు నష్టం జరుగుతుంది అంటే వారి వివరణ తీసుకోవచ్చని చెప్పారు. ఎవరినైనా ఇంటర్వ్యూ చేసినా, ఇతర విషయాలు రాసినా పూర్తి విషయ పరిజ్ఞానం జర్నలిస్టుకు ఉండాలని సూచించారు. ఉగాది పురస్కారాలను ఉత్తమ జర్నలిస్టులకు అందజేసినందుకు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడవరపు రంగనాయకులను తదితర కమిటీని అభినందించారు.

**ఉత్తమ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉంది - షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపికైన వేళ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ చేతులమీదుగా బహుముఖ ప్రజ్ఞాశాలి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును తీసుకోవడం గర్వకారణంగా ఉందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) అన్నారు. న్యాయమూర్తి ఎన్వి రమణ చెప్పిన అనేక విషయాలు ఎంతో గొప్పగా ఉన్నాయని, ఆయన సూచనలు మీడియా రంగానికి అవి ఎంతో మేలు చేసే అంశాలని అన్నారు. ప్రస్తుత తరుణంలో మీడియా రంగం విలువలను ఎంతో చక్కగా ఉదహరించారని పేర్కొన్నారు. ఒక జర్నలిస్టుగా జీవితాన్ని ప్రారంభించి ఆ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించిన ఎన్వి రమణ మీడియాకు ఒక రోల్ మోడల్ అని అన్నారు. ఈ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందని కె.పి పేర్కొన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

**అవార్డు రాకతో ఆత్మీయ మిత్రుల సన్మానం...** ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కారం అందుకున్న జర్నలిస్ట్ కేపీని షాద్ నగర్ మిత్ర బృందం విజయవాడలో ఘనంగా సత్కరించింది. మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ సాయి రెడ్డి, మాజీ జర్నలిస్ట్ అక్రమ్, కొత్తపేట ఉస్మాన్, పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, మధు తదితరులు పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు తీసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.







ఈరోజు పటాన్చెరు నియోజకవర్గం లో అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోనీ రాఘవేంద్ర కాలనీ పోచమ్మ ఆలయం, రామచంద్రపురం డివిజన్ లో హనుమాన్ దేవాలయం,వర్తక సంఘం ఆధ్వర్యం లో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలకు హాజరైన పటాన్చెరు నియోజకవర్గ బి.ఆర్.ఏస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు.అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కరికే సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



తెలుగు వెలుగు.. ఏ ర్గట్ల మండలం నిజాంబాద్ జిల్లా బాట్టాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఇందిరామకాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు డు కరీం కొబ్బరికాయ కొట్టి పనులలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నజీర్ జితేందర్ మల్లేష్ నందు తదితరులు పాల్గొన్నారు



అంబేద్కర్ జయంతి ఉత్సవాలు శంకర్పల్లి మండలంలో ఘనంగా జరుపుకోవాలని జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత తొండ యాదయ్య అన్నారు,తెలుగు వెలుగు ఏప్రిల్ 12: శనివారం అయినా శంకరపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ పౌరులందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు

## కూకట్పల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు...

### - పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో అనుమతి జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. బాలనగర్ బస్ స్టాప్ వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా డివిజన్ యువమోర్చా అధ్యక్షులు టింకు గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేసి వీర హనుమాన్ విగ్రహానికి పూలమాలలు వేసి దివ్య దర్శనమును గావించారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి విచ్చేసినటువంటి భక్తులకు స్వయంగా వడ్డించి అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం టింకు మిత్ర బృందం వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎమ్.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

**మరిపెడ:-ఎప్రిల్ 12:** మరిపెడ బంగ్లా పట్టణము నందు మరిపెడ బంగ్లా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీ షేక్ తాజుద్దీన్ గారు సి.ఎమ్.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. చెక్కులు లబ్ధి పొందిన వారి యొక్క జాబితా :1. శ్రీ.లూనావత్ జ్యోతి ( బక్క రూప్ల తండా )2. శ్రీ.కేలోత్ సరస్వతి ( బక్క రూప్ల తండా )3. శ్రీ. లూనావత్ మేఘన ( బక్క రూప్ల తండా )4. శ్రీ.చిలుకూరి రేణుక (బోడ అమ్రు నాయక్ తండ )

# పేరులో సత్యం.... బ్రతుకంతా అసత్యం....

- శ్రీరంగ నీతులు చెపితే ఎలా... 
- బిఆర్యస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జన్నూ సాయి శ్రీనివాస్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పేరులో సత్యం వేసి సత్యం శ్రీరంగం బ్రతుకంతా అసత్యం అని చేసేవన్నీ మోసాలు శ్రీరంగ నీతులు చెపితే ఎలా అని బిఆర్యస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు జన్నూ సాయి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై సత్యం శ్రీరంగం చేసిన ఆరోపణలపై సాయి శ్రీనివాస్ స్పందించి తీవ్రమైన ఆరోపణలు చేశారు. అక్రమ నిర్మాణాలు అక్రమ వ్యవహారాలు నమ్మిన వారిని మోసం చేసి తడిగుడ్డతో గొంతుకోసి నమ్మకద్రోహం చేసే సత్యం శ్రీరంగం నీవు కూడా నీతులు సూక్తులు చెపుతున్నావా,నీవు గతంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు అక్రమ వ్యవహారాలు కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలకు తెలియదు అనుకొంటున్నావా అని ప్రశ్నించారు.గతంలో పటేల్ కుంట పార్క్ పక్కన నీవు నివసించిన పెంట్ హౌస్ అక్రమ నిర్మాణం అని ప్రజలకు తెలియదు అనుకొంటున్నావా అని ఆరోపించారు.నీవు నీ అనుచరులు కొందరు కాంగ్రెస్ నాయకుల ముసుగుతో సోమవారం వచ్చింది అంటే ప్రజావాణి లో సామాన్యులు నిర్మాణం చేసుకొంటున్న ఇండ్ల పై పిర్యాదు చేసి డబ్బులు దండుకొంటున్న విషయం కూకట్ పల్లి ప్రజలకు తెలుసన్నారు.నిన్ను రాజకీయ జీవితం లో ప్రోత్సహించిన వారినే వెన్నుపోటు పొడిచి పలు పార్టీలు మారి కనీసం వార్డు మెంబర్ కూడా కాలేక పోయిన నీ అసామాన్య ప్రతిభ పాటవాల గురించి కూకట్పల్లి ప్రజలకు తెలుసన్నారు.బాలానగర్ కార్పొరేటర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తే కనీస డిపాజిట్ కూడా దక్కించు కోలేక 800 ఓట్లు కూడా ప్రజలు నీకు వెయ్యలేదన్న విషయం మరిచి మైకుల ముందు కూర్చొని రోజు ఏదో సొల్లు వాగినంత మాత్రాన నీ అర్హత వార్డు మెంబర్ స్థాయిని కూడా దాటదనే విషయం గుర్తుంచుకో అని హెచ్చరించారు.కూకట్ పల్లి ప్రజల కోసం ప్రగతి కోసం నిలబడి ప్రజా మద్దతుతో హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా గెలుపొందిన మాధవరం కృష్ణారావు మరియు షాడో అని నువ్వు విమర్శిస్తున్న వారే రాజకీయాలకు నిన్ను పరిచయం చేసిన విషయం మరిచిపోయి ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ నీకు నీవే మేధావి వర్గంగా చెప్పుకుంటూ తాటకు చప్పుళ్లతో మీ పార్టీ వాళ్లను బెదిరించుకుంటూ సాగిస్తున్న నీ కపట రాజకీయం అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. వరుసగా నాలుగు వాక్యాలు పలకడం రాగానే నివేదో తోపు లీడర్ అనుకుంటున్నావేమో పైన పటారం లోన లొటారం సంగతి మరచిపోకుంటే మంచిందని తెలుసుకో ఆ"సత్యం".ఇప్పటి కైన కనీసం వార్డు మెంబర్ అయ్యి ప్రజలకు సేవ చెయ్యి లేకపోతే నీవు పేపర్ పిల్లి గా మిగిలి పోతావ్ అని సాయి శ్రీనివాస్ హెచ్చరించారు.



# కూకట్పల్లి నల్లచెరువు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్న హైడ్రా

- హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి నోటీసులు ఇవ్వకుండా భూమి స్వాధీనానికి హైడ్రాయత్నం
- కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా సెలవు రోజుల్లో స్వాధీనానికి యత్నిస్తున్నారని రైతుల మండిపాటు
- సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం నడుచుకుంటే భూమి ఇచ్చేందుకు సిద్ధమంటున్న రైతులు
- నష్టపరిహారం ఏ రూపంలో ఇస్తారో తేల్చాలనీ డిమాండ్
- నల్లచెరువు ఎఫ్టీఎల్ భూమిని పోలీసులతో కలిసి పరిశీలించి వెళ్లిన హైడ్రాధికారులు... రైతుల్లో గుబులు
- లేక్ ప్రొటెక్షన్ పేరిట పట్టా భూముల్ని నష్టపరిహారం ఇవ్వకుండా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్న హైడ్రా







**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నల్లచెరువు సమీపంలోని భూమిపై ఏళ్ల తరబడి వారసత్వ హక్కులు కలిగి ఉన్న రైతుల్లో హైడ్రా అధికారులు గుబులు రేపుతున్నారు. కూకట్పల్లి గ్రామ సర్వేనెంబర్ 27 నుంచి 80 వరకు ఉన్న పట్టా భూములు ఉన్నాయి. 7.38 ఎకరాల ప్రభుత్వ భూమిలో నల్లచెరువు వాటర్ బాడీ ఉండగా చుట్టుపక్కల భూమి మొత్తం యాజమాన్యం హక్కులు కలిగిన పట్టా భూములని రెవిన్యూ రికార్డులు చెబుతున్నాయి. ప్రభుత్వ భూమిలో విస్తరించి ఉన్న చెరువు పూడిక తీయడానికి ,అభివృద్ధి చేయడానికి గాని రైతులకు ఎలాంటి అభ్యంతరం లేదు. చెరువు చుట్టుపక్కల ఉన్న 22 ఎకరాల పట్టా భూమి అనాదిగా పూర్తి యాజమాన్య హక్కులతో రైతులు కూరగాయలు, పాడి పంటలతో జీవనం సాగిస్తూ వస్తున్నారు. ఒకనాడు పల్లె ప్రాంతంగా ఉన్న కూకట్పల్లి పట్టణీకరణలో భాగంగా కాంక్రీట్ జంగల్ గా మారడంతో నల్ల చెరువు చుట్టూ ఉన్న పట్టా భూములలో వ్యవసాయం కనుమరుగైంది. ఇప్పటివరకు ప్రభుత్వం చెరువుకు శాస్త్రీయ పద్ధతిలో చెరువు ఎఫ్టీల్ ఎంత అనేది పూర్తిస్థాయిలో నిర్ధారించక పోగా ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ ఎఫ్ టి ఎల్ పరిధి అంటూ అధికారులు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ వస్తున్నారు. అయినా చెరువు చుట్టుపక్కల ప్రాంతాల్లో వివిధ కాలనీలు ఏర్పడ్డాయి. నల్లచెరువు ఎఫ్ పి ఎల్ పరిధిలోని రైతులు పాడి కోసం గేదెల షెడ్లు పాకలు ఏర్పాటు చేసుకుంటూ పూల తోటలతో భూములను రైతులు కాపాడుకుంటూ వస్తున్నారు. చట్టబద్ధమైన హక్కులు కలిగి ఉన్న తమ భూములను చెరువు బ్యూటిఫికేషన్ పేరుతో 2017 లో ఒకసారి, ఎస్ టి పి ప్లాంట్ నిర్మాణం పేరుతో 2021లో వాటర్ బోర్డు, జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులు భూమిని స్వాధీనం చేసుకునే యత్నాన్ని 2022లో బాధిత రైతులు రాష్ట్ర అత్యున్నత న్యాయవ్యవస్థను ఆశ్రయించి అడ్డుకున్నారు. అయినా ఆగకుండా అధికారులు మళ్ళీ ప్లాంట్ పనులు మొదలు పెట్టడంతో ఆధారాలతో సహా తిరిగి హైకోర్టును ఆశ్రయించారు.అప్పటి వాటర్ బోర్డు ఎండి దానికిషోర్, జిల్లా కలెక్టర్ హరీష్ తాసిల్దార్ గోవర్ధన్ కు కోర్టు ఆదేశాల ధిక్కరణ కింద హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రైతులకు చెందిన పట్టా భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ నోటీసులు ఇవ్వకుండా తీసుకోమని సీలింగ్ భూమి, ప్రభుత్వ భూమి అనుకొని పొరపాటున తొలగించామని, కోర్ట్ ఆదేశాల ప్రకారం నడుచుకుంటామని అధికారులు లిఖితపూర్వకమైన సమాధానం కోర్టుకు ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇది గతం. **హైడ్రా అత్యుత్సాహం రైతుల్లో ఆందోళన..** 2024 లో ఆవిర్భవించిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఆవిర్భవించింది ఆలస్యం అన్నట్లుగా కూకట్పల్లి నల్లచెరువు పై దృష్టి సారించింది. అప్పటికే ఎన్నో నిర్మాణాలు ఎఫ్ టి ఎల్ పరిధిలో వెలిశాయని ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేతలకు దిగిన విషయం తెలిసిందే. దీనిపై సర్వత్రా ఆందోళనలు, విమర్శలు వెల్లివెత్తిన నేపథ్యంలో కూల్చివేతలను తాత్కాలికంగా హైడ్రా వాయిదా వేసింది. అయితే గత ప్రభుత్వ హయాంలోనే ఎస్టిపి ప్లాంట్, చెరువు బ్యూటిఫికేషన్ పేరుతో భూముల్లో తిష్ట వేయడానికి అధికారులు చేసిన యత్నాన్ని హైకోర్టు ద్వారా అడుకున్న రైతులు హైడ్ర అధికారులను కలిసి తమ వద్దనున్న ఆధారాలను సమర్పించారు. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను , కోర్టు ఆదేశాల ధిక్కరణ పిటిషన్ కొనసాగుతున్న విషయాన్ని ఆధారాలతో సహా అందజేశారు . ఇప్పటివరకు ఏ ప్రభుత్వం శాస్త్రీయ బద్దంగా సర్వే నిర్వహించి ఎఫ్ టి ఎల్ హద్దులు బఫర్ జోన్ నిర్ధారించలేదని హైడ్రా ఆధ్వర్యంలో త్వరితగతిన ఎఫ్టిఎల్ ,బఫర్ జోన్ హద్దులు నిర్ణయించి వెల్లడిస్తే తమ భూములను స్వచ్ఛందంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిసి విన్నవించినట్లు రైతులు తెలిపారు. ఒకరి ఆధీనంలో ఉన్న భూమిని , యాజమాన్యపు హక్కులు కలిగిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలంటే నోటీసులు ఇవ్వడంతో పాటు సరైన సమయం ఏ విధమైన పరిహారం ఇస్తారో నోటీసుల్లో చెప్పాలన్న సుప్రీంకోర్టు గైడ్లైన్స్, నిబంధనలను పరిగణలోకి తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. దీనికి హైడ్రా కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి త్వరలోనే నోటీసులు జారీ చేయడంతో పాటు నష్టపరిహారం డబ్బు రూపంలో గానీ, టిడిఆర్ రూపంలో గానీ ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని తమకు హామీ ఇచ్చినట్లు బాధిత రైతులు చెప్పారు. అయితే తమకు తాజాగా లేక్ ప్రొటెక్షన్ పేరుతో తాము భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లు తూతూ మంత్రంగా హెచ్చరిక లాంటి నోటీసులు జారీ చేశారే కానీ, పూర్తి యాజమాన్య హక్కులు కలిగిన పట్టా భూమికి నష్టపరిహారం ఇచ్చే విషయాన్ని స్పష్టంగా పేర్కొనకుండా హడావుడిగా ఇచ్చి జెసిపిలను ఇటాచ్లను రంగంలోకి దించడంపై బాధిత రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. శాస్త్రీయ బద్ధమైన సర్వే లేకుండా లేక్ ప్రొటెక్షన్ కొరకు ఎక్కడో ఉన్న తమ భూములను ఎలా ఇవ్వగలమని ప్రశ్నించారు. **మూడు రోజులువరుస సెలవులు కూల్చివేతకు హైడ్రా యత్నిస్తుందని రైతుల ఆందోళన..** మూడు రోజుల వరుస సెలవుల నేపథ్యంలో శుక్రవారం పోలీసులతో సహా హైడ్రాధికారులు భూములను పరిశీలించి వెళ్లడంపై బాధిత రైతుల్లో గుబులు రేపుతుంది. గతంలో మాదిరి ఎలాంటి సమాచారం లేకుండా తెల్లవారుజామునే విరుచుకుపడి నిర్మాణాలను కూలగొట్టినట్లుగా ఎక్కడ తమ భూమిని స్వాధీనం చేసుకుంటారో అని తమకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తమ అడ్వకేట్ల సమక్షంలో హైడ్రా కమిషనర్ ను కలిసిన సమయంలో చాలా సానుకూలంగా స్పందించి నోటీసులు ఇచ్చి నష్టపరిహారం సంగతి తేల్చిన తర్వాతే భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పిన అధికారులు ఇప్పుడు ఇలా అత్యుత్సాహం ప్రదర్శించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తమ భూమి ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్నట్లు నిరూపిస్తే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినప్పటికీ సుప్రీంకోర్టు ఆదేశాలను గైడ్ లైన్స్ ను, తాజాగా హైకోర్టు ఇచ్చిన నాట్ టు ఇంటర్ ఫియర్ ఇంజక్షన్ ఉత్తర్వులను పట్టించుకోకుండా మూడు రోజుల వరుస సెలవులను దృష్టిలో పెట్టుకొని ఆ ప్రజాస్వామికంగా, నియంతృత్వంగా స్వాధీనం చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని నల్లచెరువు బాధిత రైతులు వేడుకుంటున్నారు.



## బంట్వారం మండల్ బీఆర్స్ పార్టీ నూతన మండల అధ్యక్షునిగా నియమితులైన మాజీ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం

**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి ఏప్రిల్ : 12 బంట్వారం:** బంట్వారం మండల్ బీ ఆర్ స్ పార్టీ నూతన మండల అధ్యక్షునిగా నియమితులైన మాజీ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం . అనంతరం ఆయన మాట్లాడుతూ, నాపై నమ్మకం, ఉన్నందుకే ఈ పదవి ఇచ్చినందుకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు, నేను పార్టీలో పని చేస్తున్న అంటే పదవి కోసం కాదు, ప్రజల కోసమే నా ఫలితం అని ఈ పదవి ఇచ్చిందంటే నాకు. మండలంలో ప్రజలకు ఏలాంటి అవసరం ఉన్న అందుబాటులోనే ఉంటానని ఆయన అన్నారు, ఈరోజు నాకు ఈ పదవి ఇచ్చారంటే, ప్రజల నమ్మకంతోనే ఈ పదవి నాకు బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ శనివారం రోజు సుధాకర్ గౌడ్ ఫంక్షణాల్లో పదవి అప్ప చెప్పడం జరిగింది ,ఆ పదవిని నేను ప్రజల కోసమే తప్ప .మిగతా ఏదానికి చెయ్యను. మండల ప్రజల కోసమే ముందు గతంలోనే వ్యవసాయం మార్కెట్ కమిటీ, ప్రమాణస్వీకారంలోనే చెప్పాను, నా దైవ సాక్షిగా. నా మనసాక్షిగా , ప్రజల కోసం నిరంతరం పనిచేస్తా నని, ఆరోజే నేను ప్రమాణం, చేశాను కాబట్టే ,అవకాశం ఇచ్చినందుకు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, శుభాకాంక్షలు తెలిపారు

## కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ 59 మంది వరకు లబ్ధిదారులకు చెక్కులు



**తెలుగు వెలుగు.. (ఏర్గట్ల మండలం,):** నిజామాబాద్ జిల్లా ఈరోజు పట్టణానికి చెందిన జిట్టవోయిన శ్రీనివాస్ కు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి 38000 రూపాయల చెక్కును జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ అంతిరెడ్డి రాజారెడ్డి గారు అందజేశారు. ఆరోగ్యం బాగోలేక దవాఖానాలో చికిత్స చేయించుకొని వైద్య బిల్లులను తీసుకొని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారు దృష్టి తీసుకువెళ్లితే మంజూరు ఇప్పించినందుకు ఏర్గట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున రేండ్ల రాజారెడ్డి గారు ముత్యాల సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపినారు. మన ఏర్గట్ల మండలానికి కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ 59 మంది వరకు లబ్ధిదారులకు చెక్కులు మంజూరు అయినవని, మూడు నాలుగు రోజులలో వాటిని పంపిణీ చెయ్యడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమా దేవరెడ్డి తెలపారు. ఇట్టి కార్యక్రమములో, ఏర్గట్ల మండల అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ఏర్గట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ పాల్గొన్నారు. జై కాంగ్రెస్

## భారత రాజ్యాంగ హక్కుల అవగాహన ర్యాలీ

### - కొప్పుల ఈశ్వర్, పుట్ట మధు

**కాటారం ఏప్రిల్ 12:** భారత రాజ్యాంగం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని, కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈరోజు కాటారం మండలంలోని రాజ్యాంగ స్థూపం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రజలకు భారత రాజ్యాంగాన్ని వివరిస్తే వారు వాళ్ళ హక్కులని తెలుసుకుంటారని భావించారు. మనువాదులు చేసిన కుట్రలు ప్రజలకు తెలియని అన్నారు. ప్రజలకు అవగాహన లేకుంటే ధైర్యం లేదన్నారు. విద్యార్థి దశలోనే రాజ్యాంగం పైన అవగాహన కల్పించాలన్న ఆలోచన లేదని ఆయన అన్నారు. అంబేద్కర్ వారసులు రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## దళిత బంధు బాధితులకు మద్దతుగా మహాధర్నా

**కాటారం:** కాటారం మండల కేంద్రలొ సబ్ డివిజన్ లో గల 5 మండలాల లబ్ధి దారుల తో దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నా లో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియ జేస్తూ మాట్లాడుతున్న ధర్మ సమాజ్ పార్టీ (డి ఎస్ పి) మంథని నియోజక వర్గ ఇంచార్జీ చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గానికి రావలసిన దళిత బంధు నిధులని నియోజకవర్గానికి వెంటనే ఇవ్వాలని బాధితుల మద్దతుగా డిఎస్పి పార్టీ కాటారంలో రెండు నుంచి మూడు గంటల వరకు భారీ ధర్నా చేపట్టడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీ బంట్వారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అల్లాపూరం శ్రీనివాస్



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి ఏప్రిల్ : 12 బంట్వారం:** వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లిలోని బిఆర్ఎస్ భవన్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వికారాబాద్ నియోజకవర్గ బంట్వారం మండల ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, సమావేశంలో భాగంగా మండల పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా దుర్గంచెరువు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అల్లాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఖాజా పాషా, యూత్ ప్రెసిడెంట్ గా చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అశోక్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనవారికి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ సభ కు పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేద్దామన్నారు, గతంలో లాగా పార్టీలో వర్గాలు ఏర్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు, సాధారణంగా ఏ పార్టీలో అయినా అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండడం సర్వసాధారణం కానీ ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా కూడా అధికారంలో ఉన్నప్పటి కంటే ఎక్కువ పోటీ నెలకొందన్నారు, పార్టీలో పదవిలో కొనసాగుతున్న ఏ వ్యక్తి అయినా అధిష్టానం యొక్క ఆదేశాల్ని శిరసా వహించాలన్నారు, చెడుని చూశాక మంచి విలువ తెలుస్తుంది అన్నట్టుగా మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డిని చూశాక కేసీఆర్ విలువ ప్రజలకు తెలుస్తుందన్నారు, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలందరూ కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని ప్రస్తుతం మన పార్టీలో నకిలీ నాయకులు అందరూ వెళ్లిపోయి వికాసైనా నాయకులు మాత్రమే మిగిలారన్నారు, ప్రస్తుతం పార్టీలో ఉన్న నాయకుల్లో పార్టీ కోసం కష్టపడే చాలామంది భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండబోతున్నారు. ఇకపై పార్టీ బలోపేతానికి కృషి చేసే వారికి మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని భవిష్యత్తులో కూడా కేవలం పార్టీ బలోపేతానికి కృషి చేసే నికాసైన నాయకులు మాత్రమే పార్టీలో కొనసాగుతారని తెలంగాణలో మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు, ఈ సమావేశంలో మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, వికారాబాద్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, మేక చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వికారాబాద్ మండల అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి, మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు నర్సింలు, వికారాబాద్ పట్టణ కార్య నిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, వికారాబాద్ మండలం కార్య నిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, PACS మాజీ వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి, సీనియర్ నాయకులు విరయ్య, నాగరాజు, ఖలీమ్ పాషా, మబ్బు రాజు, ప్రభు కుమార్, అంజి, సుదర్శన్, నరేష్, మౌలాన, నాగిరెడ్డి, అశోక్, పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎంఎన్ఆర్ విద్యార్థుల విజయభేరి

**తెలుగు - వెలుగు,తూ.గో జిల్లా బ్యూరో (అనపర్తి) :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో అనపర్తి ఎం.ఎన్.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను ఎం.దివ్య 464 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా, కె.మానస 463, కే.సంధ్య 463, టి.అవినాష్ రెడ్డి 463, వి.హితేంద్ర సాయి ధర్మా రెడ్డి 463 మార్కులతో నలుగురు విద్యార్థులు టౌన్ సెకండ్ ర్యాంక్ సాధించారు. అదేవిధంగా బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను ఓ.జనని శ్రీ 432 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా ఎన్.కరుణ 426 మార్కులతో టౌన్ సెకండ్ సాధించామన్నారు. ఇంకా ఎంపీసీ గ్రూపులో వి.స్నేహలత 459, టి.నందిని 455, కె.బాల సాయేంద్ర రెడ్డి 453, జి.కృష్ణవేణి 451, టి,నరేంద్ర 450, పి.గోపాలకృష్ణ సాకేత్ 450, ఎస్.బిందుశ్రీ 448, ఎ.నందిని 446, ఎం.వైష్ణవి దేవి 445, పి.అమృత శ్రీ 445, ఎన్.ఎస్ఎస్వి 441, ఆర్.పూర్ణ శేఖర్ 438, ఎ.హంసలేఖ 437, ఎ.భవ్య మహాలక్ష్మి 436, డి.శివతేజస్విని 434, ఎస్.నాగేశ్వరి 434, ఎ వీరలక్ష్మి 433, కె.అమృత రెడ్డి 432, కె.దివ్య 432, ఎస్.సుభాష్ రెడ్డి 430, ఎస్.సాధ్వి శ్రీ 427, కె.నాగ వెంకట తరుణ్ 426, కె.జస్వంత్ 425, కె.గణేష్ కుమార్ 424, కె.బాల వీర శివ ఫణీందర్ రెడ్డి 422, ఎస్.సుజాత 422, పి.మధు 420, షేక్.అహ్మద్ హుస్సేన్ 418, ఎస్.మేఘనా రెడ్డి 411, ఎం.తేజస్వి 409, వై.సత్యసాయి చంద్రిక 409, ఎస్.సిద్ధార్థ 409, పి.సత్యసాయి దేవి 401, ఎం.యువల్లిక లహరి 400బీ అదేవిధంగా బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను పి.మౌనిక లక్ష్మి 421, వై.శ్రీ సంధ్య 415, జి.సుదీప 405, పి.నిశాంత్ రాజ్ 403, ఎం.నాగ వి వి ఎస్ కృష్ణ ప్రసాద్ 402బీ సీఈసీ గ్రూపులో 500 మార్కులకు గాను బి.కామేశ్వరి 461, కె.జయరాం రెడ్డి 437, ఆర్.లక్ష్మి 422, కె.రోహిణి శ్రీ 416, ఎం.సంతోష్ కుమార్ 412, ఆర్ జయ శ్రీ చంటి లక్ష్మి దుర్గ 405, ఎం.నాగ గౌరీశ్వర్ 401 మార్కులు సాధించగా, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను షేక్ సువాన్ బీబీ 985, టి.వినీల దుర్గా మంగాదేవి 981, కె.శ్రావణి 979, వి.గిరిజా మాధురి 975, ఎస్ దుర్గా శైలజ 974, ఎ.కీర్తి 969, ఎ.సాయి సిద్దు 969, పి,గోపిక ప్రియా 965, ఎం.గణేష్ కుమార్ 965, జి.గీత హాసిని 963, టి.నవదీప్ రెడ్డి 963, ఎం.రిషిత 961, జే. జీవనజ్యోతి 958, కె.తేజస్వి 957, ఎన్.అఖిలేశ్వర్ 956, వి.అజయ్ 952, టి.సంకీర్తన 945, కె.విజయ్ కుమార్ 943, పి.శశి మౌనిక 942, జి.సాహితీ 941, కె.హర్ష వెంకట సాయి అభి రామ్ రెడ్డి 938, కె.నాగేంద్రకుమార్ 938, ఎం.శ్రీలక్ష్మి 936, కె.దీపిక వేణు మారుతి 936, సి హెచ్.తరుణ్ వెంకటరెడ్డి 935, వై.జ్యోతి 934, వి.పద్మజ 933, కె.యువ సూర్య సాయిరాం 930, వి.సిరి ప్రవల్లిక దుర్గ 929, పి.షాలిని 924, పి.అవినాష్ వర్మ 923, వి.శ్రీ సత్య రామ శివ విఘ్నేశ్వర 920, వై.వీరలక్ష్మి 910, టి.కళ్యాణి పార్వతి 909, జి.వీర గణేష్ 909, వి.రూప శ్రీ సాయి విద్య 908, జి.రాహుల్ ప్రవీణ్ రాజు 908, ఎం.వినయ్ 901 మార్కులు బీ బైపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను ఎన్.యమున 986, ఎన్.లక్ష్మీ ప్రవల్లిక 977, ఎం.నందిని 944, పి.వరసిద్ధి వినాయక కుమారస్వామి మణికంఠ 928, పి.చంద్రిక 914 మార్కులుబీ సీఈసీ గ్రూపులో 1000 మార్కులకు గాను కె.జ్యోతి 931, ఎస్.సురేఖ 930 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి తెలిపారు. అతి తక్కువ ఫీజులతో, అత్యుత్తమ క్రమశిక్షణతో గ్రామీణ విద్యార్థులతో కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎన్.ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు మల్లిడి నారాయణరెడ్డి, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్స్ తేతలి రామభద్రారెడ్డి, ఎన్.నవీన్, ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ ఇంచార్జ్ పి.శివయ్య, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ అమన్ రషీద్ పాల్గొన్నారు.





# బిజెపికి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం ....

**● దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిన బిజెపి.... ● కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంది. ● ఇద్దరు ముఖ్యమంత్రి అభ్యర్థులను కామారెడ్డి లో ఓడ గొట్టింది బిజెపియే. ● బిజెపిని అడుగుపెట్టనీయమనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం.. ● బిజెపి యాడుందని విర్రవీగిన కేసీఆర్ అడ్రస్ లేకుండా పోయిండు... ● కాంగ్రెస్ ముక్త్ భారత్ కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం పోరాటం.... ● బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...**









**కరీంనగర్,ఏప్రిల్12:** భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం, 44 ఏళ్ల కఠోర శ్రమ , పోరాటం, త్యాగాల తో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ లో గావ్ చలో-బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో, జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రెవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయారన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని, సొంత జిల్లా మహబూబ్ నగర్ లో పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కూడా బిజెపి కైవసం చేసుకుందనే విషయాలు మరిచిపోయి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని. విమర్శించారు. 2 కేంద్ర మంత్రులు, 8ఎంపీలు, 8 ఎమ్మెల్యేలు , ముగ్గురు ఎమ్మెల్సీల బలంతో సత్తా చాటి చెప్పే విధంగా, ప్రజా ఆశీస్సులతో అన్నింట విజయం సాధించే దిశలో అడుగులు వేస్తున్న బిజెపిని, అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతు, పగటి కలలుకంటున్నారని ఘాటుగా విమర్శించారు. బీజేపీ బ్రిటిష్ వారికన్నా ప్రమాదకరమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దేశ ప్రజల ను అవమానించడమే %శ్రీ%నన్నారు. దేశం మొత్తానికి మూడు పర్యాయాలు బీజేపీని అధికారంలోకి తీసుకురావడం నేటి రాజకీయ పరిస్థితుల్లో మామూలు విషయం కాదని, బిజెపి పట్ల అన్ని వర్గాల ప్రజలకు ఉన్న నమ్మకం విశ్వాసం, ఆదరణ తో నే ఇది సాధ్యమైందన్నారు. నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశం కోసమే అంకితమైన బిజెపి పార్టీని బ్రిటిషర్ల కంటే ప్రమాదమని రేవంత్ రెడ్డి మాట్లాడడానికి కొంచమైనా సిగ్గుండాలన్నారు. 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పాలనలో, 2014 నుండి దేశాన్ని నడిపిస్తున్న ప్రధాన మోడీ పాలన మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైందన్నారు. అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. ప్రస్తుతం బీజేపీ దేశాన్ని కాంగ్రెస్ వలయం నుండి విముక్తం చేయాలని సంకల్పించిందన్నారు. ఆ దిశలోనే బిజెపి రాజీలేని పోరాటం కొనసాగిస్తూ, దేశంలోని 16 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు, ఆరు రాష్ట్రాల్లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. బిజెపిని అడుగుపెట్టనీయమన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు దీటుగానే బిజెపి గట్టి సమాధానం చెబుతుందని , కాంగ్రెస్ ముక్త్ భారత్, కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం బిజెపి నిరంతర పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో బిజెపి యాడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్రస్ నేడు గల్లంతయిందన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేని దుస్థితికి వచ్చిందని, కమలం శక్తి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందన్నారు. బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని, ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయవద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అలుగునూరు 133,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య పాల్గొన్నారు.

# జిల్లాలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ, ఏప్రిల్ 12:** ఏప్రిల్ 14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు.శనివారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయం లో అంబేద్కర్ 134 వ జయంతి సభ గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమీటీ చైర్మెన్ అంకేశ్వరపు రాంచందర్ రావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమీటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, కమీటి వైస్ చైర్మన్ గద్దల సుకుమార్ మాదిగ, యంఎస్పి జిల్లా అధ్యక్షులు,కమిటి వైస్ చైర్మన్ బండారి సురేందర్ లు మాట్లాడుతూ.. హనుమకొండ పట్టణ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 8:30 గంటలకు పూలమాలాంకరణ నిర్వహించి,అనంతరం అంబేద్కర్ భవన్ లో ఉదయం 9:00 గంటలకు జయంతి సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు, ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు,అంబేద్కర్ వాధులు,విద్యార్థులు, మేధావులు, మహిళలు,కార్మికులు,కర్షకులు,అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 134 వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డి డి శ్రీలత,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్సాన్ పల్లిలో ఓమౌజయాః ఏకోపాసన మహాధర్మం ఆధ్వర్యంలో అన్నదానం





**సిద్ధిపేట అర్బన్, ఏప్రిల్ 12 :** శ్రీశ్రీశ్రీ పరమపూజ్య మహా ప్రేమావతార మూలాది పరా స్వయంభూః సద్గురు పరబ్రహ్మ జైమహావిభోశ్రీః వారి దివ్య మహిమ అనుగ్రహముతో పవిత్ర చైత్ర మాస పౌర్ణిమ సందర్భంగా సిద్ధిపేట అర్బన్ లోని ఎన్సాన్ పల్లిలో ఓమౌజయాః ఏకోపాసన మహాధర్మం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధిపేట అర్బన్ పెద్దలు ఎం.పి.టి.సి. సభ్యులు ఎన్.ప్రశాంత్ గౌడ్, సిద్ధిపేట అర్బన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కె.బిక్ష పతి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కె.సత్య నారాయణ, ఎన్సాన్ పల్లి గ్రామం పెద్దలు, అధికారులు, ఓమౌజయా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ అన్నదానం మహత్తర ధర్మ కార్యం అని వివరించారు. రెండు వేల మందికి పైగా ప్రజలు, భక్తులు పాల్గొన్నారని ఓమౌజయాః ప్రజ్ఞాన క్షేత్రం నిర్వహకులు వివరించారు. ఈ సేవలో పరార్థ ఓమౌజయులు, సత్య ఓమౌజయులు, భక్తోమౌజయులు, ఓబిసి అర్బన్ మండల్ జనరల్ సెక్రటరీ బి.నవీన్ గౌడ్, గ్రామ అధ్యక్షులు నరేష్, బాబు, పరుశురాముడు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ రైతు కుమారుడు.. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి టాపర్..



**గోనెగండ్ల, ఏప్రిల్ 12 :** గోనెగండ్లకు చెందిన ఆదర్శ రైతు కారుమంచి షేక్ అహ్మద్ కుమారుడు షేక్ ఆసిఫ్ ఇంటర్మీ డియట్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో బైపిసి గ్రూప్ నందు 440/ 430 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి టాప్10 లో నిలవడంతో,రహేనూమ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు,అహ్మద్ హుస్సేన్,ఉపాధ్యక్షులు మన్సూర్, గ్రామస్తులు అభినందించారు. ఆసిఫ్ మాట్లాడుతూ..తండ్రి ఆశయాలు అనుగుణంగా వైద్య విద్యాభ్యాసం చేసి గ్రామస్తులకు సేవలందిస్తానన్నాడు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతోత్సవ సభకు వేలాదిగా తరలిరండి



**గోనెగండ్ల, ఏప్రిల్ 12:** ఏప్రిల్ 14న ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతోత్సవ సభకు దళిత బహుజనులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహొల్లి మహదేవ్ మాదిగ, పిలుపునిచ్చారు. ఆయన శని వారం గోనెగండ్ల మండల పరిధిలో పెద్ద మర్రి వీడు, పెద్ద నేలటూరు, చిన్న నేలటూరు, వేముగోడు,పుట్ట పాశం, హెచ్. కైరవాడి గ్రామాలలో.. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఏప్రిల్ 14న ఎమ్మిగనూరు పట్టణంలో ఎం. బి.చర్చి దగ్గర నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోనెగండ్ల మండలం పరిధిలో అన్ని గ్రామాల నుంచి అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు వేలాదిగా తరలిరావాలని కోరారు.



## ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు 10116 ఆర్థిక సాయం



**పులివెందుల టౌన్ ఏప్రిల్ 12:-** పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు వేలూరు శ్రీనివాసులు రెడ్డి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా వేలూరు శ్రీనివాసుల రెడ్డి కి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రఘురాం రెడ్డి మరియు రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులను ఆదుకోవాలి

### - పొగాకు రైతులకు మద్దతుగా ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా



**పత్తికొండ 12 :** రైతుల చేత పొగాకు పంటను సాగు చేయించి వారికి కనీస మద్దతు ధర ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నా కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో పొగాకు రైతులకు మద్దతుగా స్థానిక నాలుగు స్తంభాల మండపం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ రైతులతో పొగాకు పంట సాగు చేయించిన జిపిఏ కంపెనీ వారితోనే కింటమ్ 15 వేల ప్రకారం పంట కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. డివిజన్ పరిధిలో మొత్తం పదివేల ఎకరాల్లో ఈ పొగాకు పంట సాగు చేసి రైతులు పెట్టుబడి చేసిన అప్పులు భారంగా మారాయి అన్నారు. కంపెనీవారు రైతులకు కింటమ్ 15 వేలు చొప్పున కొనుగోలు చేయాలని, లేదా ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజా సాహెబ్, సురేంద్ర కరాన్న, గురుదాస్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ శోభయాత్రను ప్రారంభించిన రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 12, :-** గోపి నగర్ గ్రామంలో శ్రీ హనుమాన్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని శోభయాత్ర ప్రారంభించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీరాముని పట్ల హనుమంతునికి ఉన్న అచంచలమైన భక్తి మనందరికీ ఆదర్శం,భక్తి ఉంటే ఎంతటి కష్టమైనా సులువుగా దాటగలమని ఆయన జీవితం మనకు నేర్పుతుంది, ఆయన ధైర్యం, సాహసం అసామాన్యం. ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా పోరాడే తత్వాన్ని మనం ఆయన నుండి నేర్చుకోవాలని సూచిస్తూ .ఈ హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుని యొక్క ఈ గొప్ప గుణాలను మన జీవితంలో ఆచరించడానికి ప్రయత్నిద్దాం, నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, సీనియర్ నాయకులు చంద్రమోహన్,కిషోర్ ముదిరాజ్,కేశవులు,పుట్ట వినయ్ గౌడ్ , రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థునిల ప్రతిభ

**తొండూరు,12:**మండల పరిధి లోని తొండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నవిద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థినిలు చక్కటి ప్రతిభను చాటుకున్నారు. మొదటి సంవత్సరం చదువుతున్న 43 మంది విద్యార్థులలో 38 మంది పాసుకాగా కాలేజీ లో 88.37%తోఉత్తీర్ణత సాధించగా ఎంపీసీ గ్రూప్ నందు విద్యార్థినులు కాలేజీఫస్ట్ టీ.పావని 435/470, బైపీసీ గ్రూపు నందు కె లావణ్య 388/440, సీఈసీ గ్రూప్ నందు బి. జగదీశ్వరి 384/500, అలాగే రెండవ సంవత్సర ఫలితాలలో 47 మంది విద్యార్థులకు 44 మంది పాసై 93.62% పాసై ఎంపీసీ ప్రథమ స్థానంలో ఎస్. రేవతి 953/1000, బైపీసీలో ఎన్ .పూజిత857/1000,సిఇసి లో డి రూమా 858/1000, ఇలా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలో చదివి మంచి మార్కులు సంపాదించి ఇటు తల్లిదండ్రులకు అటు కళాశాల యాజమాన్యానికి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మురళీధరరావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు





## ఇంటర్ ఫలితాల్లో పులివెందుల నారాయణ ప్రభంజనం

**పులివెందుల ఏప్రిల్ 12:** ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో పులివెందుల నారాయణ ప్రభంజనం సృష్టించింది కళాశాల విద్యార్థులు 11మంది ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగింది మొదటి సంవత్సరం 470 /465 మార్కులు సాధించిన ఓ సమీనా అనే విద్యార్థిని అత్యధిక మార్కులు సాధించడం జరిగింది అలాగే 470కి 464 వి నాగ సిద్ధార్థ అనే విద్యార్థి 463 మార్కులు తేజస్విని 462 మార్కులు ముగ్గురు విద్యార్థులు 461 మార్కులు నలుగురు విద్యార్థులు 460 మార్కులు ఒక విద్యార్థి సాధించడం జరిగింది అదేవిధంగా ద్వితీయ సంవత్సరం సంబంధించి 1000 మార్కులు గాను 986 మార్కులు ఎల్ చారి లతా డి శ్రీనిత టి పవన్ కళ్యాణ్ మార్కులు సాధించడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సుమన్ కుమార్ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి మా మీద నమ్మకంతో మీ పిల్లలు మా కళాశాలలో చేర్చడం జరిగింది అందుగ్గాను మేము ఉత్తమ ఫలితాలు అందించడం జరిగింది అన్నారు మీరు ఎల్లప్పుడూ సహాయసహారాలు అందించడం వలన అంతేకాకుండా మా ఆధ్యాత్మిక



బృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులను మంచి ఫలితాలు వచ్చే విధంగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశారన్నారు పిల్లలు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని వారికి ఎల్లవేళలా ఆశీస్సులు ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొ న్నారు మరికొందరు విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ మేము ఈ కళాశాలపై ఎంతో నమ్మకంతో మా పిల్లలను కళాశాలలు చేర్చడం జరిగింది. అందుకుగాను మా పిల్లలు నేడు వచ్చిన ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను అందుకోవడం జరిగిందన్నారు ఎక్కడైనా కళాశాల ఆధ్యాపకులు బాగున్నపుడే పిల్లలు క్రమశిక్షణతో మంచి చదువుతారని అందుకు నిదర్శనం నారాయణ కళాశాల అన్నారు ఇక్కడ ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు నారాయణ కళాశాల వల్ల చదవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి గతంలో ఉండేదని కానీ ఇప్పుడు మంచి ఫలితాలు అందిస్తున్న నారాయణ కళాశాల ఇక్కడే ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని మరికొందరు విద్యార్థి తల్లిదండ్రులు పేర్కొన్నారు ఇంటర్మీడియట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నారాయణ కళాశాలలో డీజీఎం రామ్మోహన్ రెడ్డి మరియు డిఏఎం చంద్ర కిషోర్ కళాశాల ప్రిన్సిపల్ సుమన్ కుమార్ డీన్ బాల వెంకట మరియు ఆధ్యాత్మిక బృందం అభినందించడం జరిగింది. విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాల ఆధ్యాత్మిక బృందం పాల్గొన్నారు

## విద్యార్థుల్ని ఉన్నత విద్యకి దూరం చేస్తున్న కూటమి సర్కారు

### ● వైఎస్సార్సీపీ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయికుమార్ రెడ్డి

**చెన్నూరు, 12:** ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ అని షిప్ బకాయిల్ని కూటమి సర్కారు చెల్లించని కారణంగా ఉన్నత విద్యార్థులు పై చదువులకి దూరమవుతున్నారని వైఎస్సార్సీపీ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయికుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ పది నెలల పాలనా కాలంలో విద్యార్థులకు ఫీజులు రాక ఉన్నత విద్య కి దూరం అవుతున్నారని మండి పడ్డారు. గత బకాయిలు 3,900 కోట్ల రూపాయిలకు ప్రభుత్వం కేవలం 1300 కోట్లు మాత్రమే నామమాత్రంగా విడుదల చేసిందన్నారు. అది కూడా మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి యువత పోరు కి పిలుపునిచ్చి రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమించిన తర్వాతే విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం లో 3,900 కోట్ల రూపాయలు చెల్లించాలన్నారు. కానీ బడ్జెట్లో కేవలం 2500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసారని తెలిపారు. పరీక్ష ఫీజుల కోసం కోర్సు ఫీజు మొత్తం చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నా కానీ కూటమి ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన విమర్శించారు. విద్యార్థుల్ని కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుంటే విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నిద్ర పోతున్నారా అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయం లో ప్రతీ క్వార్టర్ ఫీజు ఏ నెలలో ఇస్తున్నారో స్పష్టంగా పత్రికల్లో ప్రకటనలిచ్చి మరీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో కళాశాల ఖాతాల్లోకి మంజూరు చేస్తామని తెలిపి ఇవ్వడం లేదని ఆయన ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. సెమిస్టర్ వారీగా ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని ఒత్తిడి చేస్తుంటే వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థుల్ని విద్యకి దూరం చేసే కూటమి ప్రభుత్వ చర్యలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల ఫీజు బకాయిల్ని తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల కోసం విద్యార్థుల్ని వేధించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.



## పోరుబాట సదస్సు జయప్రదం చేయండి

### ● యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పిలుపు

**చెన్నూరు,ఏప్రిల్ 12 :** విద్యారంగ ఉపాధ్యాయ ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13న కర్నూలులో జరిగే సదస్సుకు సంబంధించిన కరపత్రాలను యుటిఎఫ్ భవన్ నందు రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజ ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పెండింగ్ ఆర్థిక బకాయిలను ఏపీజీఎల్ఐ జడ్పీ పిఎఫ్ జనవరి వరకు బకాయిలను చెల్లించటం జరిగిందన్నారు. అయితే ఇంకా 25 వేల కోట్ల రూపాయలు ఆర్థిక బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. అందుకోసం ఈ ప్రభుత్వం ఆర్థిక బకాయిల చెల్లింపు కోసం రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 11వ పిఆర్సి బకాయిలు డీఏ అరియర్ బకాయిలు 2022 నుండి ఇ ఎల్ ఎన్కాష్మెంట్ తదితర బకాయిలు చెల్లించాలని 12వ పిఆర్సి కమిటీ నియమించాలని ఐ ఆర్ 29% ప్రకటించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 13న కర్నూలు యుటిఎఫ్ భవన్ నందు పోరుబాట సదస్సు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత ప్రభుత్వం ప్రాథమిక విద్య నిర్వీర్యము చేయటానికి తీసుకువచ్చిన జీవో 117 ను రద్దుచేసి ఈ ప్రభుత్వం మోడల్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థ తీసుకురావాలనుకోవడం మంచి పరిణామమే అన్నారు. అయితే పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని అయితే కొన్ని పంచాయతీల్లో మోడల్ ప్రైమరీ స్కూల్లు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రతి పంచాయతీలోనూ విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఒక మోడల్ ప్రైమరీ స్కూలు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే మోడల్ ప్రైమరీ స్కూలుకు చుట్టూ ఐదు కిలోమీటర్ల లోపల ఉన్న అన్ని ప్రాథమిక పాఠశాలల నుంచి మూడు నాలుగు ఐదు తరగతులను ఈ మోడల్ ప్రైమరీ స్కూల్లో విలీనం చేయడం అంటే ఊరిబడిని బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బిసి సామాజిక వర్గాలకు దూరం చేయడమే అన్నారు. ప్రతి ఊరి బడిని ఒకటి నుంచి ఐదో తరగతి వరకు కొనసాగించాలని కోరారు. ఊరిబడి ఒకటి నుండి ఐదు తరగతులు అలాగే కొనసాగించాలని ఆర్థిక బకాయిలకు రోడ్ మ్యాపు ప్రకటించాలని ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసంకర్నూలులో జరిగే పోరుబాట సదస్సుకు జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి సుబ్బారావు,రామకేశవ నాయకులు ఎస్ఎం భాష తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి నాపై ఆరోపణలు చేయడం సిగ్గు మాలిన చర్య: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ఏప్రిల్ 12 :** దాదాపు 4 సార్లు ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకుని ఓటమి చెందిన వ్యక్తి మా కుటుంబం పై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు దాదాపు 20 ఏళ్ళు ప్రతిపక్షం లో ఉన్నారాజకీయాల్లో టీడీపీ లో రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసి ఓటమి చెంది షాడో ఎమ్మెల్యే గా రమేష్ రెడ్డిఅనిరాయచోటి లో 11 కంకర క్లస్టర్లు ఉన్నాయనీఎవరి దగ్గర ఒక్క రూపాయి కప్పం కూడా అడగలేదనిఎన్నికల ముందు ఎమ్మెల్యే టికెట్ రాలేదని వైసిపీ లో 11 కోట్లకు అమ్ముడుపోయిన వ్యక్తి రమేష్ రెడ్డియనిరమేష్ రెడ్డి టీడీపీ లో ఉన్నప్పుడు కార్యకర్తల గొంతు కోసి వర్కులు చేసుకుని తన అనునాయులకు బిల్లు లు కట్టబెట్టాడనిగత నీరు చెట్టు బిల్లులు కోసం రాయబారం పంపిన మాట వాస్తవం కాదా రమేష్ రెడ్డిఅని ఆయన అన్నారు



## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో చాట్ జిపిటి అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్



**రాయచోటి ఏప్రిల్ 12:** అన్నమయ్య జిల్లా కేంద్రంలో రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపకల్పన చేసిన చాట్ జిపిటి అంశంపై కళాశాల అధ్యాపకుల కోసం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్. నంద్యాల కిషోర్ కుమార్ రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ చాట్ జిపిటి సహాయంతో సమస్యకు సులువుగా, వేగంగా కచ్చితత్వంతో కూడిన పరిష్కారం లభిస్తుందని వివరించారు. దీని ద్వారా వ్యాసరచన, ఇంటర్వ్యూల ప్రిపరేషన్, కోడింగ్ లో నైపుణ్యం, సృజనాత్మక రంగం, క్లాస్ నోట్స్ తయారీ వంటి విభిన్న రంగాల్లో చాట్ జిపిటి పరిష్కారం చూపగలదని వివరించారు. ఈ వర్క్ షాప్ నందు వివిధ అంశాలపై చాట్ జిపిటి సహాయంతో గణితం, కెమిస్ట్రీ సబ్జెక్టు లో చాట్ జిపిటి సహాయంతో ప్రాక్టికల్ గా సందేహ నివృత్తిని చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రీసెర్చ్ ,సైంటిఫిక్, టీచింగ్, వైద్యం ,ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యక్రమాల్లో చాట్ చీపిటి గోప్యతతో కూడిన సమాచార సేకరణ మరియు సమాచార ప్రసారాలకు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ కుమార్ ను కళాశాల యజమాన్యం సన్మానించి జ్ఞాపికను బహుకరించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ , వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు

## కేజీబీవిలో 11..12 తరగతుల ప్రవేశాలకు ఈ నెల 21 వరకు పొడిగింపు



**బొమ్మనహల్ ఏప్రిల్ 12:** బొమ్మనహల్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో 11..12 తరగతుల ప్రవేశాలకు,ఈ నెల ఏప్రిల్ 21 వరకు పొడిగించినట్లు,సమగ్ర శిక్ష ఎస్పిడి, బి.శ్రీనివాసరావు, తెలిపారు,అర్హత కలిగిన వారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని,బొమ్మనహల్ కెజిబివి,ప్రిన్సిపాల్ కమలమ్మ, తెలిపారు,2025-26 విద్యా సంవత్సరానికి గాను 6 తరగతి దరఖాస్తులు ఏప్రిల్ 11వ తేదీన ముగిశాయని తెలియజేశారు, అదేవిధంగా 11..12 తరగతులలో ప్రవేశం కోసం ఈనెల 21వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయన్నారు,పేద ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ,బిపిఎల్ పరిధిలోని బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు,ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడతాయని తెలిపారు,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి,https://apkgbv.qcfss.in సైట్ ద్వారా పొందగలరు ఎంపికైన విద్యార్థులకు,ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని,ఆ పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చు,ఈ అవకాశాన్ని తప్పకుండా గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,ప్రిన్సిపల్ కమలమ్మ తెలియజేశారు,

## రాష్ట్ర ముఖ్యమంత్రికి నాయకులు సాదర వీడ్కోలు

**కడప ఏప్రిల్ 12:** రెండు రోజుల జిల్లా పర్యటన ముగించుకుని కడప విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు సాదర వీడ్కోలు పలికారు.శుక్రవారం రాత్రి ఒంటిమిట్ట శ్రీ సీతాసమేత కోదండరామస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి.. శనివారం ఉదయం 11.00 గంటలకు కడప విమానాశ్రయం నుండి విజయవాడకు తిరుగు పయనమైన ఆయనకు జిల్లా నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సాదర వీడ్కోలు పలికారు.కడప విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికిన వారిలో.. జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ నాయుడు, టీటీడీ ఈ.ఓ. శ్యాముల రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ . కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డి.ఆర్.ఓ. ఎం.విశ్వేశ్వర నాయుడు, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ తదితరులు ఉన్నారు.వీరితో పాటు కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రెసిడెంట్ మరియు పోలిట్ బ్యూరో మెంబర్ ఆర్. శ్రీనివాసుల రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగా రెడ్డి, తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇంచార్జ్ ఎం. రవీంద్రనాథ్ రెడ్డి, స్టేట్ లీడర్ గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, లక్ష్మీ రెడ్డి తదితర నాయకులు, అధికారులు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

## 20 వేలు వితరణ అందించిన తెదేపా నాయకుడు సోమనాథ్ గౌడ్

**బొమ్మనహల్ ఏప్రిల్ 12 :** మండల పరిధిలోని శింగనహళ్లి గ్రామం నుండి శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం వరకు పోవు దారి,అధ్వాన పరిస్థితిలో ఉన్న విషయాన్ని చూసి,ఆ గ్రామ తేదేపా నాయకులు,అందరూ,కలిసి ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తెలియజేసిన వెంటనే,ఎమ్మెల్యే వ్యక్తిగత చొరవతో,ఆ యొక్క రోడ్డు నిర్మాణ పనులను,వెంటనే ప్రారంభించాలని గ్రామ ఇన్చార్జి బొంబాయి ఈరన్న,కు తెలియజేశారు,వారు వెంటనే, జెసిబి,ట్రాక్టర్లతో,ఇరువైపులా కంపచెట్లు తొలిగిస్తూ,ఎర్రమట్టి తొలించారు,తనవంతు సహాయంగా,గోవిందవాడ గ్రామ తెలుగుదేశం నాయకుడు పి. సోమనాథ్ గౌడ్ వారు 20 వేలు ఇవ్వడం జరిగింది.అడిగిన వేంటనే సహాయం చేసినందుకు. శింగనహళ్లి గ్రామ ప్రజలందరి తరుపున వారికి ప్రత్యేక ధన్యవాదములు చేశారు,ఈ కార్యక్రమంలో సింగనహళ్లి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు,





## రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**యాడికి ఏప్రిల్ 12:** యాడికి మండలం అనంతపురం జిల్లా యాడికి ఈనెల 15,,16,17 వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం లో జరిగే రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని శనివారం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ , రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ జూటూరు మహమ్మద్ రఫీ, ఓబిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 15, 16, 17 వ తేదీన రైతు సంఘం మహాసభలలో ముఖ్యంగా రైతాంగ సమస్యలపై హార్టికల్చర్, పండ్ల తోటలు రైతు పెట్టుబడి సాయంపై రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధర కల్పించాలని, రైతులు వేసిన ప్రతి పంటకు బోనస్ ను ఇస్తూ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు, (పండ్ల తోటలకు) ఒక ఎకరానికి లక్ష రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అదేవిధంగా యాడికి కాలువ ద్వారా 18 వేల ఎకరాలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. నిరుపేద బడుగు బలహీన వర్గాల కోసం, అనేక ఉద్యమాలు చేసి నిత్యం ప్రజా పక్షాన నిలబడి న పోరాట యోధుడు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి పేరును యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈనెల 15 16 17 తేదీ న నాగపట్నంలో జరిగే రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటయ్య, సూర్యనారాయణ, గరిడీ శివన్న రామయ్య, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి బండారు రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు భారీ షాక్

- మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాలలో అందరు ఫైయిల్
- రెండవ సంవత్సరంలో కేవలం ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత

**కమలాపురం ఏప్రిల్ 12:** ఇంటర్ ఫలితాలతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల్లో ఆనందోత్సాహం నెలకొంది. మొత్తం 10,17,102 మంది విద్యార్థులు ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. ఈ సంవత్సరం మొదటి సంవత్సరం విద్యార్థులకు 70% ఉత్తీర్ణత శాతం, రెండో సంవత్సరం విద్యార్థులకు 83% ఉత్తీర్ణత శాతం నమోదు కావడం గర్వకారణంగా మారింది. కమలాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఫలితాలు విద్యార్థులు, తల్లిదండ్రులను షాక్ కు గురి చేసాయి ఈ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన 33 మంది విద్యార్థులంతా ఫెయిల్ కావడం, రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన 14 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించడమే ఇందుకు కారణంఏది ఏమైనప్పటికి గతంలో కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువగా ఉండడం సంతోష దగ్గ విషయం

## సిబ్బందిని అభినందించి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎస్.పి

- ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలి
- జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్




**కడప 12:** ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణ ఘట్టం విజయవంతంగా, ఎలాంటి చిన్న ఘటనకు తావులేకుండా ముగిసేలా అవిశ్రాంతంగా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, ఏ.పి.ఎస్పీ, సివిల్, ఏ.ఆర్, ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బంది, జిల్లాలోని ఇతర ప్రత్యేక విభాగాల సిబ్బందిని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమంకు పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరైన నేపథ్యంలో సజావుగా నిర్వహించడంలో పోలీస్ అధికారులు, సిబ్బంది చూపిన నిబద్ధత, అంకిత భావం, సమయస్ఫూర్తి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. అందరి సమష్టి కృషి కారణంగానే విజయవంతంగా, ఎలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా బందోబస్తు నిర్వహించగలిగామని ఎస్.పి తెలిపారు. ముమ్ముందు కూడా ఇదే స్ఫూర్తి తో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ఎవరికి కేటాయించిన విధులను వారు అప్రమత్తంగా ఉంటూ సమర్ధవంతంగా నిర్వర్తించడం, వేలాదిగా తరలివచ్చిన సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేలా నిరంతరం పర్యవేక్షించడం, ప్రసాదాల వితరణ కౌంటర్లు, గ్యాలరీ, ఆలయ క్యూ లైన్ల వద్ద బందోబస్తు విధులు నిర్వహించిన సిబ్బందిని ఎస్.పి అభినందించారు. పోలీస్ శాఖ విజయవంతంగా విధులు నిర్వహించేలా సమన్వయంతో కృషి చేసిన టి.టి.డి, ఫైర్, రెవిన్యూ, ఏ.పి ట్రాన్స్ కో, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి ,12 :** శిల్పారామం మాదాపూర్లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించిం ది. బెంగళూరు నుండి విచ్చేసిన ప్రముఖ భరతనాట్య కళాకారిణి రమ్య శ్రీనివాస తన భరతనాట్య ప్రదర్శనలో బ్రోచేవారు ఎవరో కీర్తనం, వర్ణం మరియు జాన్పూరీ తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. నాట్యధార స్కూల్ అఫ్ డాన్స్ గురు వర్యులు హరిణి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన లో వరవీణా, ఆంఘికం భువనం, పుష్పాంజలి, కేరళ నృత్యం, జతిస్వరం, భాగ్యదాలక్ష్మి, భావయామి రఘురామమ్ అంశాలను అక్షర, ద్రితి, సంవేద్య, ఆధ్య, శాన్వి, సరయు, శ్రీప్రేక్ష, శ్రీనిక, ఆరుషి, ఆరాధ్య,వైష్ణవి, ప్రగతి, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం"రద్దు



**కర్నూలు ఏప్రిల్ 12 :** ఏప్రిల్ 14 వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం రద్దు చేసి నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శనివారం అయినా ఈ సందర్భంగా మాట్లాడుతూ (సోమవారం) 14 వ తేదీన డా. బి ఆర్ అంబే ద్కర్ (ప్రభుత్వ సెలవు దినం) జయంతి సంధర్బంగా " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో మెరిసిన ఆదర్శ పాఠశాల సాఫియా




**రామాపురం ఏప్రిల్ 12:** ఇంటర్మీడియట్ ఫలితాలలో రామాపురం మండలంలో ఆదర్శ పాఠశాల మొదటి మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎస్.సాఫీయా 962 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం, మొదటి సంవత్సర ఫలితాలలో సి లక్ష్మీ శైలజ 439 మార్కులతో మండలం లో ప్రథమ స్థానం సాధించారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలకు ఏమాత్రం తీసిపోకుండ ప్రభుత్వ కళాశాలాలలలో చదువుకున్న విద్యార్థులు ప్రతిభను కనబరుస్తుండడం ఆనందదాయకంగా ఉందని ఆమె అన్నరు ఈ విధంగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు విద్యను అభ్యసించినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తున్నమని ఆమె తెలిపారు

## సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

**రాయచోటి ఏప్రిల్ 12 :** సోమవారం 14 వ తేదీన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏపీ ప్రభుత్వం సెలవు ప్రకటించిన నేపథ్యంలో ఫిర్యాదుదారులు ఎవరూ ఇబ్బంది పడకుండా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయా సాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ప్రజా విశ్వాసం,పార్టీ సిద్ధాంతంతోనే బిజెపి దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించింది..

**• దేశ హితం కోసం పుట్టిన ఏకైక పార్టీ బిజెపి... • దేశాన్ని దోచుకున్న బ్రిటీషర్ల తో బిజెపిని పోల్చడానికి సీఎం రేవంత్ రెడ్డి కి సిగ్గుండాలి... • కాంగ్రెస్ ను స్థాపించిన బ్రిటిష్ వాళ్లపైన సీఎంకు మమకారం ఎక్కువైంది. • భవిష్యత్తులో ఇక కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయద్దనే విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుంది.. • బిజెపిపై రేవంత్ రెడ్డి చేస్తున్న అహంకార వ్యాఖ్యలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. • బిజెపి ఎక్కడుందనీ అవహేళనగా మాట్లాడిన గత సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకుంటున్నారు.. • బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..**








**హుజూరాబాద్,ఏప్రిల్12:** దేశ హితం కోసం పుట్టిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం, బిజెపి పట్ల ప్రజలకున్న విశ్వాసం, నమ్మకంతోనే 44 ఏళ్లలో దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ గావ్ చలో అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని ఇప్పల నర్సింగాపూర్ గ్రామంలో గావ్ చలో బస్తీ చలో ప్రోగ్రాం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపిని అడుగుపెట్టనీయమని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఈ సందర్భంగా ఫైర్ అయ్యారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపిని సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకిస్తూ, బ్రిటిష్ వాళ్ళ కంటే బిజెపి ప్రమాదకరమని వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. దేశాన్ని దోచుకున్న బ్రిటిష్ వాళ్లు సీఎం రేవంత్ రెడ్డికి గొప్పవాళ్లుగా కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని స్థాపించిన బ్రిటిష్ వాళ్లపై సీఎం రేవంత్ రెడ్డికి మమకారం ఎక్కువై వారిని కీర్తించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇలాగే గతంలో బిజెపి గురించి హేళనగా మాట్లాడిన కెసిఆర్ కు బిజెపి శక్తి ఏంటో తెలిసి వచ్చి ఆయన ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. బిజెపి తెలంగాణలోని ప్రతి గడపగడపకు చేరుకొని, ప్రజల గుండెల్లో నిలిచిందనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుంచుకొని మాట్లాడితే మంచిదన్నారు. అహంకారంతో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 16 నెలల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు విసుగు వచ్చిందని, భవిష్యత్తులో ఇక తెలంగాణలో కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయద్దనే కృత నిశ్చయానికి ప్రజలు వచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పుకుంటూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఏకాత్మత మానవతావాదం , అంత్యోదయ భావనతో ప్రేరణ పొందిన బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లోని సంకీర్ణ ప్రభుత్వాలతో కలిసి అంత్యోదయ మార్గంలో నిరంతరం ముందు కొనసాగుతుందన్నారు. చిట్ట చివరి పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అంత్యోదయ విధానం తో ఏకత్మత మానవతావాదం ఆచరణగా, జాతీయ వాదమే సిద్ధాంతంగా కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి యే అన్నారు. 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం త్యాగాలతో పార్టీ స్థాయికి ఎదిగిందని, ఈ స్థాయికి పార్టీని తీసుకురావడానికి ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, వారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ ధ్యేయంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఎంతో విశ్వాసం ఉందని, అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు, ఆరు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలతో కలిపి (ఎన్ డి ఏ) ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రోగ్రాంలో భాగంగాదేవాలయ సందర్శన, దేవాలయ స్వచ్ఛత, రచ్చబండ కార్యక్రమం, నర్సింగాపూర్ వీధుల గుండా బైక్ ర్యాలీ, అంగన్వాడీ సందర్శన, ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయినా కర సేవకుల సన్మానం, బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, పట్టణ ఉపాధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జ్ యాళ్ల సంజీవరెడ్డి మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి ఇప్పల నర్సింగాపూర్ 61,62,63 బూత్ అధ్యక్షులు పల్లె వీరయ్య, యాళ్ల లీల,బొడ్డు మహేష్, కార్యక్రమం కోఆర్డినేటర్లు గంగిశెట్టి ప్రభాకర్ పోతుల సంజీవ్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు,పడారి కొమురయ్య, సబ్బని రమేష్,యాంసాని శశిధర్,నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, గుర్రం సంతోష్ కోలిపాక వెంకటేష్,గూడూరి రాం రెడ్డి,గూడూరి మల్ల రెడ్డి, యాళ్ల కొండల్ రెడ్డి,పడారి కొమురయ్య, వేముల హృతిక్, బోరుగాల అజయ్,యాళ్ల రాజిరెడ్డి,గాజ తిరుపతి,పిల్లి రాజు,మార్క మొగిలి,బొల్లావేణి మల్లయ్య ,కంప రాజు,పిల్లి చంద్రమోగిలి,డోరి ఐలయ్య , పడారి అనిల్,గోస్కుల శ్రీనివాస్,గోస్కుల అజయ్ గోవిందుల అజయ్, గోవిందుల రంజిత్, యాళ్ల రాజు,పరకాల రాజు గుంపుల కిరణ్ ,పరకాల అఖిల్ ,తొర్రి మమతా, అరే శిరీష, పామిండ్ల మాళవిక, గాజ సరిత , క్యాసవెంకటేష్ తాళ్లపల్లి దేవేంద్ర ఆవుల సదయ్య సబ్బని మాధవి మాటూరి స్వర్ణలత గంధం అనిల్ తాళ్లపల్లి హరీష్ అనిశెట్టి సాంబశివ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**మంథని:ఏప్రిల్ 12:** పటేల్ ఐ కేర్ మంథని వారి సహకారంతోరొంపికుంట మెగా ఉచిత వైద్య శిబిరం.శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున పెద్దపల్లిజిల్లా కమాన్పూర్ మండలోని రొంపికుంట గ్రామంలో పటేల్ ఐ కేర్ మంథని వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. మరియు సన్ రైస్ హాస్పిటల్ కరీంనగర్ సౌజన్యంతో గుండె సంబంధం ఈ సీ జీ, బి పి, మధుమేహ పరీక్షలు బ్లడ్ షుగర్, వెయిట్ ( బరువు ) మెడిసిన్, శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అప్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో కమాన్పూర్ మండలోని రొంపికుంట గ్రామంలో మెగా ఉచిత వైద్య సేవలు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో రొంపికుంట సర్పంచ్ మెడికల్ టెక్నిషియన్ బృందం పాల్గొన్నారు.

## లక్ష కిలోమీటర్ల రతయాత్ర కరపత్ర ఆవిష్కరణ

**- విశారదన్ మహారాజ్**



**కాటారం ఏప్రిల్ 12:** బి సి, ఎస్ సి, ఎస్ టి, జె ఎ సి ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజు డా.విశారదన్ మహారాజ్ చేపడుతున్న లక్ష కిలోమీటర్ల మా భూమి రథ యాత్ర కి మంథని నియోజక వర్గం లో ఉన్న బహుజనులు,అగ్ర కుల ప్రజాస్వామ్య వాదులు భారీగా తరలి రావాలి అని చిట్యాల శ్రీనివాస్ ధర్మ సమాజ్ పార్టీ మంథని నియోజక వర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే కాటారం మండల అధ్యక్షుడు కొరాళ్ళ శ్యామ్,మండల కార్యదర్శి బొల్లి సురేష్,మంతెన రవీందర్, డి ఎస్ పి నాయకులు కోరాళ్ళ శ్రీకాంత్,మల్లేష్, తరుణ్ తది తరులు పాల్గొన్నారు.

## ఇన్ డోర్, అవుట్ డోర్ క్రీడా అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య

**• ముందుగా బాలసముద్రంలోని రూ.41 లక్షలతో స్విమ్మింగ్ పూల్ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన • రూ. 68 లక్షలతో DSA స్టేడియం ప్రత్యేక మరమ్మతులు సుందరీకరణ పనులకు శంకుస్థాపన • రూ.34 లక్షలతో జిమ్నాస్టిక్ హాల్ ప్రత్యేక మరమ్మత్తు పనులకు శంకుస్థాపన • రూ.90 లక్షలతో వార్మ్ అప్, లాంగ్ జంప్ ట్రాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**





**హనుమకొండ, ఏప్రిల్ 12 :** హన్మకొండ లోని ఇన్ డోర్ అవుట్ డోర్ క్రీడా అభివృద్ధి పనులకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. శనివారం నూతనంగా నిర్మిస్తున్న రెస్లింగ్, కబడ్డీ హాల్స్ పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం జె.న్ స్టేడియం అభివృద్ధి పనులకు సంబంధించి మ్యాప్ ను అధికారులతో కలసి ఎంపీ పరిశీలించారు.అనంతరం ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చేందుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంతో పాటు క్రీడల అభివృద్ధి కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, ఈ క్రమంలో స్టేడియాలను నిర్మిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. నేటియువత ఉద్యో గాలతో పాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపరిహారం చెల్లిస్తాం

**• ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం: మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా, ఏప్రిల్ 12:** గోవిందరావుపేట మండల కేంద్రంలో గత 7 తేదీ రోజున వడగళ్ల వాన అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు శనివారం గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్ గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు రైతులకు బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రి తో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆర్డిఓ వెంకటేష్ మండల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది




## ఇంటి ముందు తిరగవద్దు అని వ్యక్తిపై మూకుమ్మడిగా అకారణ దాడి

**- 100కు డయల్ చేసి,నాకు ప్రాణహాని ఉంది న్యాయం చేయండి: బాధితుడు రాయుడు ఆవేదన**



**గద్వాల, 12:** జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండలం ఈర్లబండ గ్రామంలో మా ఇంటి ముందు నుంచి మలమూత్ర విసర్జనకు వెళ్లడానికి తిరగవద్దు అనే నెపం తో ఓ వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తీవ్రంగా దాడి చేశారు. గాయపరిచిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకెళ్తే,కేటీదొడ్డిలోని ఈర్లబండ గ్రామానికి చెందిన మద్దెల వెంకటన్న,మద్దెల వీరన్న, మద్దెల రంగన్న,మద్దెల నాగరాజు,మద్దెల మాణిక్యమ్మ అనే వ్యక్తులు కలిసి మా ఇంటి ముందు నుంచి మలమూత్ర విసర్జన కు వెళ్లడానికి వీళ్లేదని,మీరు వెళ్ళితే మా ఇంటిముందు బురద అంటుతుందని అదే గ్రామానికి చెందిన రాయుడు అనే వ్యక్తిని తీవ్రంగా ముకుమ్మడిగా,కట్టెలు, రాళ్లతో, అకారణంగా దాడి చేశారు.వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయా లని బాధితుడు రాయుడు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## 'మాన్ ప్లస్ హమ్మెల్-పట్టొన్స్ ఇంక్' భాగస్వామ్యం

**హైదరాబాద్,12:** వడపోత వ్యవస్థలను అందించడంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సంస్థలలో ఒకటైన మాన్ ప్లస్ హమ్మెల్, ఎల్జి ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ అనుబ ంధ సంస్థ అయిన పట్టొన్స్ ఇంక్ తో భాగస్వామ్యం చేసుకున్నట్లు మాన్ ప్లస్ హమ్మెల్ తయారీ ఇంజనీరింగ్ సీనియర్ మేనేజర్ స్టీవెన్ ఓవెన్స్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా ఎల్జి యొక్క అధునాతన గాలి కంప్రెసర్లు, డ్రైయర్ల తో శక్తివంతమైన కొత్త వ్యవస్థ, గణనీయమైన రీతిలో ఖర్చు ఆదా చేయటంతో పాటు మెరుగైన ఉత్పత్తి సామర్థ్యం నాణ్యతకు దారి తీసిందన్నారు.



# ధాన్యం సేకరణలో అస్పష్ట విధానం !

ధాన్యం కావచ్చు...పండించిన పంటలు ఏవైనా కావచ్చు...ఏటా రైతులకు తిప్పలు తప్పడం లేదు. పాలకులు మాటలే తప్ప క్షేత్రస్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. తాలు పేరుతో, దడవాయి పేరుతో దోచేస్తున్నారు. పంటలకు సకాలంలో రుణాలు అందడం లేదు. బ్యాంకులు కూడా పైకి చెప్పినంతగా ఉదారంగా ఉండడం లేదు. పంటరుణాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది. దళారులు కొన్న తరవాతే ప్రభుత్వం అధికారులు రంగప్రవేశం చేస్తారు. పంటల కోసం తెచ్చిన పెట్టుబడి అప్పులు తీర్చే తొందరలో ధాన్యాన్ని, పంటలను వచ్చిన రేటుకు, అంటే దళారుల రేటుకు అమ్ముకోక తప్పడం లేదు. ఇదంతా క్షేత్రస్తాయిలో అధికారులకు తెలుసు. మార్కెట్ కమిటీలు పెట్టినా,సహకారసంఘాలు ఉన్నా.. ధాన్యం చేతికొచ్చే సమయానికి తిప్పలు పడక తప్పడం లేదు. పంట ఏదైనా ఇదే దుస్థితి ఉంది. కొనుగోళ్ల విషయంలో ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా ఉండే తప్ప రైతులను ఆదుకునే విధానంలా ఉండడం లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమవంతు రాజకీయ లాభం కోరే పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. జానికి కేంద్రం తీరు కూడా ఏ మాత్రం సరిగా లేదు.ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగేళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. రైతులు బతకడానికే కష్టపడుతున్నారు. మనలను బతికించడానికి వారు వ్యవసాయం చేస్తున్నారు. కేంద్రం పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెంచుతూ పోతున్నది. సామాన్యులు నానాయాతనలు పడుతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ధాన్యం ధరలను ఏటేటా పెంచడం లేదు. ఎవరికి వారు ధాన్యం ధరలు ని÷-ణయించుకునే పరిస్థితి లేదు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుని.. ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా పంటలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. రైతుల పట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ధాన్యం కొనుగోళ్లు మాత్రం సజావుగా సాడం లేదు. ఇప్పుడు వడగళ్ల వానల కాలం. ధాన్యం కల్లాల్లోకి చేరకముందే తడిసి ముద్దవుతోంది. కల్లాల్లో కొన్నిసార్లు తడిసి కొట్టుకు పోతోంది. ఇదంతా దైవాధీనంగా రైతుల పరిస్థితి ఉంది. మార్కెట్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు వచ్చినా..ట్రాక్టర్లు బారులు తీరినా సక్రమంగా అమ్ముకుని ఇంటికి చేరుతామన్న ధైర్యం రైతుల్లో ఏ రోజూ కనిపించడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపినా ..ఏటేటా మాత్రం ధాన్యం అమ్మకాల వ్యయహారం ప్రహసనంగా మారుతోంది. తెలంగాణలో డీసెంట్రలైజ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం (డీసీపీ)లో బియ్యం సేకరిస్తున్నామని.. పంజాబ్ నుంచి నాన్ డీసీపీ విధానంలో సెంట్రల్ పూల్ ద్వారా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉందని కేంద్ర అధికారులు చెప్పారు. తెలంగాణ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తామని అధికారులు తెలిపారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది.




తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. దేశంలో బాయిల్డ్ రైస్ బియ్యానికి డిమాండ్ లేకుండా పోయింది. అంతుకే రా రైస్ మాత్రమే సేకరిస్తున్నారు. నిజంగానే జాతీయ విధానం రావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. అందుకే వరి,మిర్చి తదితరు పంటల కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏటా విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. దీనిని కడవరకు ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పడించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావాలి. అసలే వడగళ్ల సీజన్‌లో ధాన్యం తడిసినా, చేలో నష్టపోయినా తక్షణం పరిహారం అందాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారితోనే చర్చించాలి. పాలకులు ఇన్నేళ్లయినా రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉం డడం లేదు. ఈ విధానం పోవాలి. కేంద్ర,రాష్ట్రాలు కలసి పంటల కొనుగోళ్లపై సమగ్రంగా చర్చించాలి. రైతులకు ఏది చేస్తే లాభమో దానిని అనుసరించాలి. దానినే ఖరారు చేయాలి. అప్పుడే మార్పులు రాగలవు.

## మొక్కలే శ్వాసగా...మొక్కలే ఆశగా జీవించిన వనజీవి పద్మశ్రీ రామయ్య గుండెపోటుతో మృతి

- కోటి మొక్కలు నాటి రికార్డు సృష్టించిన ప్రకృతి ప్రేమికుడు

**ఖమ్మం,ఏప్రిల్12:** మొక్కలే శ్వాసగా...మొక్కలే జీవితంగా..మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.



## అన్నదాతను దెబ్బతీస్తున్న అకాల వర్షాలు

- దళారుల ప్రమేయంతో దక్కని మద్దతు ధరలు
- సకాలంలో ధాన్యం సేకరించలేక పోతున్న ప్రభుత్వం

**నిజామాబాద్,ఏప్రిల్12:** తీవ్రమైన ఎండలు, ఈదురు గాలుల బీభత్సం, అకాల వర్షాలతో ఆదరబాదరగా పంటలను అమ్మేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఏర్పడింది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా..ఎలాంటి ప్రయోజ నం ఉండదని రైతులు అంటున్నారు. అన్నదాతల అవసరాలు, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ఈ యేడు మొక్కజొన్న పంట కొనుగోళ్లపై సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం వరికి ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని చెప్పడంతో జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలనే ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, తదితర పంటలు సాగయ్యాయి. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగం పంట



దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదంటున్నారు. కొన్ని జిల్లాల్లో మార్క్‌ఫెడ్ అధికారులు సగం పంటలను మాత్రమే కొనుగోలు చేసి టార్గెట్ పూర్తయ్యిందని ప్రకటించుకున్నారు. ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కొనుగోలు పక్రియను మొదలు పెట్టకపోవడంతో మద్దతు ధర కొందరికే దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారు లను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటు న్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపె డుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతేడాది రైతులు ఆందోళనలు, ధర్నా లు, నిరసనలు చేపట్టడంతోనే దిగొచ్చిన ప్రభుత్వం.. చివరి సమయంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడవడంతో మద్దతుధరలో కోతలు విధించారు. చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలుగా పోసి అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. వాతావరణం సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చినా.. కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు. ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలకు పంట దిగుబడులు తడిసిపోయే అవకాశం ఉందని, మరో పక్షం రోజుల్లో అకాల వర్షాలు, ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## విదేశీ విద్యార్థులపై ట్రంప్ వీరంగం

వలసదారులు, విదేశీ విద్యార్థుల విషయంలో అగ్రరాజ్యం ఆంక్షలు మరీ మితిమీరుతున్నాయి.పేరుకు ప్రజాస్వామిక దేశమే అయినా, పెత్తందారీ పోకడలు పోతూ విదేశీయులను ముప్పుతిప్పలు పెడుతోంది. ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులపై విరుచుకుపడటం మొదలుపెట్టారు. తమ దేశానికి వచ్చి ఇక్కడే తిష్ఠ వేసుకుని కూర్చుని, ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నారనే ఆగ్రహంతో అక్రమ వలసదారుల్ని యుద్ధవిమానాల్లో ఆయా దేశాలకు తిప్పి పంపించిన ట్రంప్ మహాశయుడు అంతటితో ఆగలేదు. తమ యూనివర్శిటీల్లో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులను ఎలా క్షోభపెట్టాలా అనేది ఇప్పుడు ఆయన ఎజెండాలో ప్రధానంశమైంది. లేనిపోని ఆంక్షలు విధిస్తూ, విద్యార్థులను వెనక్కు పంపే బృహత్తర కార్యక్రమానికి ఆయన తెరతీశారు.సామాజిక మాధ్యమాల్లో యూదు వ్యతిరేక పోస్టులు పెట్టినా, వాటిని లైక్ చేసినా, షేర్ చేసినా తప్పేనంటోంది ఆయన ప్రభుత్వం. అంతేకాదు, వేగంగా వాహనం నడిపినా వీసా రద్దు చేస్తామంటూ మతిమాలిన ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే విద్యార్థి వీసాల్లో కోత విధిస్తున్న అమెరికా ప్రభుత్వం, ఎలాగోలా వీసా సంపాదించి వివిధ యూనివర్శిటీల్లో చదువుకుంటున్న విద్యార్థులపైనా ప్రతాపం చూపిస్తూండటంతో పరిస్థితి గందరగోళంగా మారింది. విద్యార్థి వీసాల్లో అమెరికా కోత విధించడం బైడెన్ హయాంలోనే మొదలైనా, ట్రంప్ ఆ విధానాన్ని మరింత దూకుడుగా ముందుకు తీసుకువెళ్తున్నారు. గత ఏడాది 40 శాతం వీసాలు తిరస్కరణకు గురి కాగా, ఈ ఏడాది ఆ సంఖ్య రెట్టింపునకు పైనే ఉంటుందని అంచనా. స్టూడెంట్ వీసాలు మొదలు గ్రీన్ కార్డు దరఖాస్తుదారుల వరకూ అందరిపైనా నిఘా పెడుతోంది. పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్, లెబనాన్ హెజ్బొల్లా, యెమెన్ హుతీల గ్రూపులను అమెరికా చాలాకాలం క్రితమే ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించింది.వీటికి మద్దతుగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే యూదు వ్యతిరేక చర్యలుగా పరిగణించి, వీసాలు రద్దు చేస్తామంటోంది. ఉగ్రవాద గ్రూపులకు మద్దతు పలకడం నేరమే కావచ్చు, కానీ, అందుకు ఏకంగా వీసాలు రద్దు చేసి, విద్యార్థుల్ని స్వదేశాలకు తిప్పిపంపడం దారుణం. గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను సామాజిక మాధ్యమాల్లో ఖండించిన పాపానికి కొందరు విద్యార్థుల వీసాలు రద్దు కావడం ట్రంప్ ప్రభుత్వం తెంపరితనానికి పరాకాష్ఠ. ఒక్క గత నెలలోనే అమెరికా ప్రభుత్వం 300 మందికి పైగా వీసాలను రద్దు చేయడం ఈ సందర్భంగా గమనార్హం. చూడబోతే, వీసాలను రద్దు చేసి, విదేశీ విద్యార్థులకు గేట్లు మూయడమెలా అనే అంశంపై ట్రంప్ మహాశయుడు పిహెచ్‌డి చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఏ దేశంలోనైనా వేగంగా వాహనం నడిపినా, ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినా చలాన్లతో సరిపెడతారు. కానీ, అగ్రరాజ్యాధినేత మాత్రం అలాంటివారి వీసాలను రద్దు చేస్తామంటున్నారు.

# కోహ్లీకి షాక్ ఇచ్చిన పూమా




అంతర్జాతీయ క్రికెట్‌లో దూకుడు స్వభావం అంతకు మించిన ఆట తీరుతో కోట్ల మంది అభిమానులు సంపాదించుకున్నాడు విరాట్ కోహ్లీ. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2025లో చాలా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇలాంటి టైంలో ఆయన ఆదాయానికి సంబంధించిన ఓ వార్త సంచలనంగా మారుతోంది. ఇప్పటికే ఆయన టీ 20 ఫార్మాట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. వన్డేలు, టెస్టులు ఎన్ని సంవత్సరాలు ఆడతాడో తెలియదు. అందుకే కొన్ని కీలక కంపెనీలు తమ ఒప్పందాలను పునరుద్ధరించడానికి ఆలోచిస్తున్నారు. పుమా కంపెనీ ఒప్పందం ఈ ఏడాదితో ముగిసింది. ఇప్పుడు ఎంఆర్ఎఫ్‌తో ఒప్పందం కూడా ఈఏడాదితో ముగియనుంది. భారతీయ క్రికెటర్ విరాట్ కోహ్లీ స్పోర్ట్స్ కంపెనీ 'పుమా' మధ్య ఒప్పందం క్లోజ్ అయింది. 8 సంవత్సరాల తర్వాత వారి ఒప్పందం ముగిసింది. దీన్ని పునరుద్దరించేందుకు ఆ సంస్థ అంగీకరించడం లేదు. ఇలాంటి పెద్ద సంస్థలు ఒప్పందాలు కొన్ని సంవత్సరాలకు చేసుకుంటారు. కానీ కోహ్లీ ఎన్నేళ్లు ఆడతాడో తెలియకపోవడంతో పుమా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. కొత్త క్రీడాకారుడితో ఒప్పందం చేసుకునేందుకు ఆ సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ పుమాతో ఒప్పందం కారణంగా కోహ్లీ రూ. 110 కోట్లు సంపాదించాడు.విరాట్‌తో ఒప్పందం పూర్తి అవ్వడం రెన్యూవల్ చేసుకోకపోవడంపై ఆ సంస్థ ప్రతినిధులు కీలక వ్యాఖ్యలు చేశారు. లాంగ్ రన్‌లో ఆడే కొత్త క్రీడాకారుడితో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు వాళ్లు చెబుతు న్నారు. పుమాతో ఒప్పందం పూర్తి కావడంతో ఇప్పుడు కోహ్లీ ప్రత్నమ్నాయ మార్గాలపై దృష్టి పెట్టారు. అందుకే ఇండియన్ బ్రాండ్‌లు చూస్తున్నాడు. అందుకే అతను 'అగిలిటాస్' తో కలిసి నడవబోతున్నారు. లైవ్ మింట్‌లో వచ్చిన నివేదిక ప్రకారం... విరాట్ కోహ్లీ త్వరలోనే 'అగిలిటాస్'తో ఒప్పందం చేసుకోనున్నాడు. పుమా ఇండియా, సౌత్-ఈస్ట్ ఆసియా ప్రాంతాల మాజీ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ గంగూలీ ఈ 'అగిలిటాస్' సంస్థను 2023లో స్థాపించారు. ఈ సంస్థ క్రీడలకు సంబంధించిన వస్తువులు ఉత్పత్తి చేస్తోంది. భారతదేశం సహా విదేశాల్లో కూడా విక్రయిస్తుంది. గత సంవత్సరం ఈ సంస్థ భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో విక్రయాల కోసం ఇటాలియన్ స్పోర్ట్స్ బ్రాండ్ 'లోటో' లైసెన్స్ కూడా పొందింది.విరాట్ కోహ్లీ స్వయంగా 'అగిలిటాస్' సంస్థలో డబ్బు పెట్టుబడి పెట్టబోతున్నారని కూడా పేర్కొన్నారు. IPL 2025 జరుగుతున్న టైంలోనే కొత్త ఒప్పందంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్

శుభ్‌మన్ గిల్ శనివారం తన పేరు మీద ఒక ప్రత్యేక రికార్డును నమోదు చేశాడు. గుజరాత్ టైటాన్స్ జట్టు తరపున ఐపీఎల్‌లో 2000 పరుగులు పూర్తి చేసిన మొదటి ఆటగాడిగా నిలిచాడు. లక్నోలోని ఎకానా స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో గిల్ ఈ ఘనతను సాధించాడు. ఈ మ్యాచ్ కు ముందు ఈ రికార్డును సాధించడానికి శుభ్‌మన్ గిల్‌కు 53 పరుగులు అవసరం. లక్నోలో జరిగిన ఈ మ్యాచ్ లో 11వ ఓవర్ ఐదో బంతికి సింగిల్ తీయడం ద్వారా శుభ్‌మన్ గిల్ 2000 పరుగులు పూర్తి చేశాడు. ఐపీఎల్ 2024కు ముందు శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ జట్టు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. జట్టు కెప్టెన్ గా తన మొదటి సీజన్‌లో 12 మ్యాచ్ ల్లో మొత్తం 426 పరుగులు చేశాడు కానీ గుజరాత్ జట్టును ప్లే ఆఫ్స్ కు నడిపించడంలో విజయం సాధించలేకపోయాడు. ఈ సీజన్ లో శుభ్‌మన్ గిల్ రెండో అర్ధశతకం సాధించాడు. గిల్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై కేవలం 38 బంతుల్లో 60 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన గుజరాత్ టైటాన్స్ నాలుగో లీగ్ మ్యాచ్ లో శుభ్‌మన్ గిల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. గిల్ 43 బంతుల్లో 61 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.శుభ్‌మన్ గిల్ 2018లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున తన ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించాడు. దీని తర్వాత ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ అతడిని రూ.8 కోట్లకు తమ జట్టులోకి చేర్చుకుంది. గుజరాత్ తరపున తన తొలి సీజన్ లో శుభ్‌మన్ గిల్ 16 మ్యాచ్ ల్లో 483 పరుగులు చేసి జట్టును ఛాంపియన్ గా చేయడంలో కీలక పాత్ర పోషించాడు. రెండో సీజన్ లో శుభ్‌మన్ గిల్ 3 సెంచరీలు, 4 అర్థ సెంచరీలు చేయడం ద్వారా అద్భుతంగా రాణించాడు. మొత్తం 890 పరుగులు సాధించడం ద్వారా ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకున్నాడు.ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు పంజాబ్ లో జన్మించిన శుభ్‌మన్ గిల్ ను గుజరాత్ టైటాన్స్ రూ.16.50 కోట్లకు నిలుపుకుంది. శుభ్‌మన్ గిల్ తర్వాత గుజరాత్ టైటాన్స్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో సాయిసుదర్శన్ ఉన్నాడు. ఈ తమిళనాడు బ్యాటర్ ఇప్పటివరకు గుజరాత్ టైటాన్స్ జట్టు తరపున 31 మ్యాచ్ లు ఆడి 1300 కంటే ఎక్కువ పరుగులు చేశాడు.




# ఐపీఎల్లో ధోనీ మరో 2 రికార్డులు నమోదు




కోల్ కతా నైట్ రైడర్స్ తో శుక్రవారం జరిగిన మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ రెండు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్ లో చెన్నై ఘోర పరాభవం పాలైంది. కొత్త కెప్టెన్ గా ధోనీ వచ్చినప్పటికీ, చెన్నైని గెలుపు బాటలోకి చేర్చలేక పోయాడు. ఇక ఈ మ్యాచ్ లో కెప్టెన్సీ చేయడం ద్వారా ఈ లీగ్ లో తొలిసారి సారథ్యం వహించిన అన్ క్యాప్డ్ ప్లేయర్ గా ధోనీ రికార్డులకెక్కాడు. నిజానికి ధోనీకి 500కిపైగా అంతర్జాతీయ మ్యాచ్ లు ఆడిన అనుభవం ఉంది. అయితే ఈ సీజన్ నుంచి బీసీసీఐ కొన్ని రూల్స్ మార్చడంతో అన్ క్యాప్డ్ ప్లేయర్ నిర్వచనం మారిపోయింది. ఒక ప్లేయర్ వరుసగా ఐదేళ్లపాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడకపోతే, అతడిని అన్ క్యాప్డ్ ప్లేయర్ కింద పరిగణించబడతారు. అందుకే ధోనీని అన్ క్యాప్డ్ ప్లేయర్ గా డిక్లేర్ చేసి, చెన్నై కేవలం 4 కోట్ల రూపాయలకే అతడిని కైవసం చేసుకుంది. నిజానికి ఈ మూవ్.. ధోనీ కోసమే సీఎస్కే ఫేవర్ లో తీసుకున్నదిగా కొంతమంది ఆరోపించారు. ఇలా ధోనీ తప్ప మరే ఆటగాడు అన్ క్యాప్డ్ ప్లేయర్ హోదాలో బరిలోకి దిగలేదు. వేలంలో పర్స్ మనీని మిగిల్చుకు నేందుకు చెన్నైకి ఈ మూవ్ దోహదపడిందని విశ్లేష కులు పేర్కొన్నారు. ఇక అతిపెద్ద వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ధోనీ మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. 43 ఏళ్ల 278 రోజుల వయ సులో ధోనీ.. సీఎస్కేకు నాయకత్వం వహించాడు. దీంతో తన పేరిటే ఉన్న అత్యంత ఎక్కువ వయసులో కెప్టెన్సీ రికార్డు (41 ఏళ్లు)ను ధోనీ సవరించాడు. నిజానికి 2008-23 వరకు ధోనీ సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించాడు. ఆ జట్టుకు ఐదు టైటిల్స్ అందించాడు. ఆ తర్వాత 2024 సీజన్ లో రుతురాజ్ గైక్వాడ్ కు సారథ్య బాధ్యతలు అప్పగించాడు. అతనికి మోచేయిలో ఫ్రాక్చర్ రావడంతో ధోనీ తాజాగా పగ్గాలు చేపట్టాడు. సీఎస్కే చెత్త రికార్డును నమోదు చేసింది. ఈ మ్యాచ్ లో 103/9 చేసిన సీఎస్కే.. సొంతగడ్డపై అత్యల్ప స్కోరును నమోదు చేసింది. శుక్రవారం చేపాక్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో సీఎస్కే టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 103 పరుగుల స్వల్ప స్కోరు చేసింది. శివమ్ దూబే (29 బంతుల్లో 31, 3 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. సునీల్ నరైన్ కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను కేకేఆర్ ఆడుతూ పాడుతూ ఛేదించింది. 10.1 ఓవర్లలోనే 2 వికెట్లకు 107 పరుగులు చేసి, గెలుపొందింది. సునీల్ నరైన్ (18 బంతుల్లో 44, 2 ఫోర్లు, 5 సిక్సర్లు)తో మెరుపు బ్యాటింగ్ చేయడంతో ఈజీ విక్టరీని సొంతం చేసుకుంది. నూర్ అహ్మద్ ఒక వికెట్ ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ విజయంతో కేకేఆర్ పాయింట్ల పట్టికలో తన మూడో స్థానాన్ని పటిష్టం చేసుకుంది.

# రిజ్వాన్ ఇంగ్లిష్‌పై నెటిజన్ల మండిపాటు




పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ కొంతకాలంగా ట్రోలింగ్‌కు గురవుతున్నాడు. ప్రెస్ కాన్ఫరెన్స్, మ్యాచ్‌ల సందర్భంగా తాను ఇంగ్లిష్‌లో మాట్లాడడాన్ని సోషల్ మీడియాలో నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. దీనిపై రిజ్వాన్ తాజాగా స్పందిస్తూ కాస్త ఎమోషనల్ అయ్యాడు. ఇలాంటి ట్రోలింగ్స్ తాను పట్టించుకోనని అన్నాడు. దేశం తన నుంచి క్వాలిటీ క్రికెట్ కోరుకుంటుందని, ఇంగ్లిష్ కాదని పేర్కొన్నాడు. తన గురించి బయట ఎవరు ఏమనుకున్నా పట్టించుకోనని రిజ్వాన్ అన్నాడు. తనకు వచ్చిన భాషలోనే మాట్లాడుతానని చెప్పాడు. పాకిస్థాన్? కోసం నాణ్యమైన క్రికెట్ ఆడటమే తన పని అని, ఇంగ్లిష్?లో మాట్లాడడం కాదని పేర్కొన్నాడు. 'బయట నుంచి చాలా కామెంట్స్? వినిపిస్తుంటాయి. నేను వాటిని పట్టించుకోను. కానీ ఒక విషయంలో మాత్రం నేను గర్వంగా ఫీలవుతాను. నేను ఏం మాట్లాడినా అది నా మనసులో నుంచే వస్తుంది. నాకు ఇంగ్లిష్‌లో బాగా మాట్లాడడం రాదు. సరైన చదువు లేదని పశ్చాత్తాప పడుతుంటా. అంతేకానీ పాక్ కెప్టెన్ హోదాలో ఇలాంటి ఇంగ్లిష్ మాట్లాడుతున్నందుకు సిగ్గుగా భావించను"నా నుంచి క్వాలిటీ క్రికెట్ కావాలని డిమాండ్ చేయండి. అంతేకానీ ఇంగ్లిష్ గురించి కాదు. నేను పెద్ద చదువులు కంప్లీట్ చేయలేదు. అందుకే ఇంగ్లిష్‌లో మాట్లాడేటప్పుడు కాస్త ఇబ్బంది పడుతుంటాను. ఈ విషయంలో జూనియర్లకు ఓ సలహా ఇస్తాను. బాగా చదువుకొని క్రీడల్లోకి రావాలి. లేదంటే స్టడీస్ కంటిన్యూ చేయాలని సూచిస్తాను. అప్పుడు ఇంగ్లిష్ బాగా మాట్లాడగలరు. నా విషయానికొస్తే ఇప్పుడు నేను క్రికెట్ వదిలేసి ప్రొఫెసర్‌గా మారలేను. నాకంత టైమ్? కూడా లేదు' అని రిజ్వాన్ చెప్పాడు. కాగా, పాకిస్థాన్ కొద్ది కాలంగా నాణ్యమైన క్రికెట్ ఆడలేకపోతోంది. వరుస వైఫల్యాలతో విమర్శలు ఎదుర్కొంటోంది. ఇటీవల పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లింది. ఈ పర్యటనలో పాక్ ఘోరంగా విఫలమైంది. టీ20 సిరీస్?లో 5 మ్యాచ్?లకుగానూ ఒకదాంట్లోనే నెగ్గింది. ఇక వన్డే సిరీస్?లో మరీ ఘోరంగా మూడింట్లో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది.

# గాయంతో ఐపీఎల్ నుండి వైదొలిగిన గ్లెన్ ఫిలిప్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా వ్యక్తిగత కారణాల వల్ల జట్టును విడిచి స్వదేశానికి వెళ్లగా, తాజాగా న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ గాయంతో మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ శనివారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫిలిప్స్ గజ్జ గాయంతో బాధపడటాన్ని గుర్తు చేస్తూ, అతను స్వదేశానికి తిరిగి వెళ్లినట్లు తెలిపింది.ఈ సీజన్‌లో గ్లెన్ ఫిలిప్స్ గుజరాత్ టైటాన్స్ తరపున ప్లేయింగ్ XIలో భాగంగా లేను అయినప్పటికీ, SRHతో జరిగిన మ్యాచ్‌లో ప్రత్యామ్నాయ ఫీల్డర్‌గా మైదానంలో ఉన్నాడు. పవర్‌ప్లే చివరి ఓవర్‌లో, పాయింట్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ఫిలిప్స్, ఇషాన్ కిషన్ బలంగా కొట్టిన బంతిని ఛేజ్ చేసి తిరిగి విసిరే ప్రయత్నంలో గాయపడ్డాడు. ఈ క్రమంలో అతను భయంకర నొప్పితో నేలపై కుప్పకూలిపోయాడు. వెంటనే టీమ్ మెడికల్ సిబ్బంది స్పందించి, ఇతరులతో కలిసి ఫిలిప్స్‌ను మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు.దీంతో గుజరాత్ టైటాన్స్ శిబిరం నుండి ఇంటికి వెళ్లిన రెండవ విదేశీ ఆటగాడిగా గ్లెన్ ఫిలిప్స్ నిలిచాడు. అంతకుముందు కగిసో రబాడా వ్యక్తిగత కారణాలతో జట్టును వీడి స్వదేశానికి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. వరుసగా విదేశీ ఆటగాళ్లను కోల్పోవడం గుజరాత్ టైటాన్స్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఇప్పటికే ఈ సీజన్‌లో ఆకాంక్షలకు తగ్గ ప్రదర్శన చూపలేకపోతున్న టైటాన్స్‌కు, గ్లెన్ ఫిలిప్స్ వంటి ఆల్‌రౌండర్ అందుబాటులో లేకపోవడం మరింత అసౌకర్యాన్ని కలిగించే అవకాశం ఉంది. ఇది జట్టు కాంబినేషన్లపై ప్రభావం చూపే ప్రమాదమూ ఉంది.

# సీఎస్‌కేలో సరైన ప్లేయర్లే ఉన్నారు

- **డిఫరెంట్‌గా ఆడమని చెప్పను**
- **చెన్నై బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీ**




ఐపీఎల్ చరిత్రలో రెండే జట్లు ఐదేసి టైటిళ్లు గెలిచాయి. అందులో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. అయితే ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో సీఎస్?కే ప్రదర్శన అంత బాగోలేదు. మొదటి మ్యాచ్ మినహా ఆ తర్వాత ఒక్కదాంట్లోను గెలుపొందలేదు. సీఎస్కే వరుసగా ఐదోసారి ఓడిపోయినప్పటికీ, బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీ జట్టుకు మద్దతుగా నిలిచాడు. ఛాంపియన్లుగా నిలిచిన జట్టులో 'సరైన ఆటగాళ్లు' ఉన్నారన్నాడు. ఇప్పటికీ వాళ్లు ఓటమిని ఒప్పుకోలేదని చెప్పాడు."మన దగ్గర సరైన ఆటగాళ్లు ఉన్నారని నేను ఇప్పటికీ అనుకుంటున్నాను. కొంత ఆత్మవిశ్వాసం, స్థిరత్వం కనుగొనడంలో ప్లేయర్లకు మేము సహాయం చేయాలి. అలా బ్యాటింగ్?, బౌలింగ్ విభాగాల్లో మేము ఎదగగలమని ఆశిస్తున్నాను. ఆటతీరు గురించి చాలా చర్చ జరుగుతోంది. ప్లేయర్లు సహజమైన ఆట ఆడుతున్నారు. వారిని పూర్తిగా భిన్నమైన రీతిలో ఆడమని మేము ఆడగాలనుకోవడం లేదు. ప్లేయర్లు తమదైన రీతిలో బాగా ఆడటం వల్లే ఐపీఎల్?లోకి వచ్చారు. నేను కచ్చితంగా వారు వేరే విధంగా ఆడేలా ప్రయత్నించే వ్యక్తిని కాదు. వారు ఆడే విధానం అలాగే ఉంది కాబట్టి, వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నారు" అని హస్సీ మ్యాచ్ తర్వాత మీడియాతో అన్నారు. సీఎస్?కే యువ ఆటగాళ్లను ప్రోత్సహించడం లేదని, ఫామ్? కోల్పోయిన ఆటగాళ్లను కలిగిఉందనే మాటలను హస్సీ తోసిపుచ్చారు. అయితే సీఎస్?కే మిడిల్? ఆర్డర్?లో ప్లేయర్లు రాహుల్ త్రిపాఠి, శివం దుబే, విజయ్ శంకర్, దీపక్ హుడా ఈ సీజన్‌లో సమష్టిగా విఫలమయ్యారు. అయితే జట్టులోని కొంతమంది ప్లేయర్లు వారి ప్రైమ్ టైమ్ కంటే బాగా ఉన్నారని హస్సీ వాదించారు. "కేరీర్? ముగింపు సమయంలో ఉన్నప్పుడు CSKకి వచ్చి ఆడిన ఆటగాళ్లు ఉన్నారు. అందులో షేన్ వాట్సన్, అజింక్య రహానె వంటి ప్లేయర్లు ఉన్నారు. వారు జట్టుకోసం నిజంగా బాగా రాణించారు. మా దగ్గర ఉన్న ఆటగాళ్లు ముందు ఇంకా మంచి క్రికెట్ భవిష్యత్? ఉంది. వారు మాకు చాలా అందించగలరని నేను ఇప్పటికీ అనుకుంటున్నాను. మనం వారి అత్యుత్తమ ప్రదర్శనలను కనుగొనగలం. వారి నుంచి కొన్ని గొప్ప ప్రదర్శనలను చూడగలం." అని హస్సీ తెలిపారు.యువకుల విషయానికొస్తే, వారు ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పుడు వారిని ఎంచుకోవాలని అనుకుంటున్నట్లు హస్సీ తెలిపారు. అలా అవకాశం కోసం వేచి ఉన్న కొంతమంది మంచి ఆటగాళ్లు తమ దగ్గర చెప్పారు."కొన్నిసార్లు జట్లు ఆశలు వదులుకుని 'మనం ఇకపై టోర్నీ గెలవలేము, ఇప్పుడు యువకులతో ప్రయత్నిస్తాము' అని అనుకుంటాయి. కానీ ఇప్పుడ మేము టోర్నమెంట్?లో ఉన్నాము. సాధ్యమైనంతవరకు పురోగతి సాధించడానికి ఇక్కడ ఉన్నాము. ఇంకా ఓటమిని ఒప్పుకుని తెల్ల జెండాను ఎగురవేయలేదు" అని మైకెల్ హస్సీ అన్నాడు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం






# కర్మన్ ఘాట్ ఆలయంలో రామరామ పాట విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ఈ మూవీ నుంచి హనుమాన్ జయంతి సందర్భంగా ఫస్ట్ సింగిల్ రామ రామ అనే పాటను విడుదల చేసారు. అయితే ఈ పాట విడుదలకు ముందు దర్శకుడు వశిష్ట.. హైదరాబాద్ కర్మాన్‌ఘాట్‌లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నాడు. శనివారం ఉదయం కర్మాన్‌ఘాట్ ఆలయంకు వెళ్లిన వశిష్టతో పాటు- చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సినిమా పెద్ద హిట్టు అవ్వాలని కోరుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోను చిత్రబృందం తాజాగా పంచుకుంది.

# మహేశ్-రాజమౌళి చిత్రంపై భారీ అంచనాలు

## - 2027 మార్చి 25న విడుదల అంటూ వార్త చక్కర్లు



తెలుగు ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న చిత్రాలో సూపర్ స్టార్ మహేష్ బాబు - రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ హైప్ ఉంది. కాగా ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ముఖ్యపాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారట. ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీని నిర్మాత కె ఎల్ నారాయణ ఇంచుమించు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారట. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ నుండి, తాజాగా మొదటి భాగం విడుదలకి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతుంది. రిపోర్ట్ ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 25, 2027 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు- ఫిలిం సర్కిల్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు రెండో భాగాన్ని 2029 లో విడుదల చేయాలనుకుంటున్నారట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ ప్రజంట్ ఈ వార్త వైరల్ అవుతుంది. అంతే కాదు ప్రస్తుతానికి ఆ డేట్‌నే టార్గెట్‌గా పెట్టుకొని సినిమా పనులు కంప్లీట్ చేస్తున్నారట. ఇక దీనిపై మరింత క్లారిటీ రావడం విషయం పక్కన పెడితే.. ఈ న్యూస్ పై కొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇంకా సినిమా నుండి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు అప్పుడే విడుదల తేదీనా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఒకవేళ నిజంగానే డేట్ లాక్ చేసినా, జక్కన్న సినిమాలు ఎన్నిసార్లు రిలీజ్ డేట్‌లు మార్చుకుంటాయనేది మనకి తెలియంది కాదని వాపోతున్నారు.




# 25న విడుదల కానున్న సారంగపాణి జాతకం

టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం, కోర్టు సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్. తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# నన్ను కాదని అనన్య పాండేను తీసుకుంటారా?

## - అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుష్రత్

బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు-కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా. అందుకే బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోయాను' అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023లో వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమా మంచి హిట్ టాక్ సంపాదించుకుంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే కలిసి నటించారు.



# జాన్వీకి గిఫ్ట్‌గా లగ్జరీ కారు

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అందించింది బిర్లా వారసురాలు అనన్య బిర్లా. దాదాపు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమెకు కానుకగా పంపించారు. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు- మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది, దానిపై 'ప్రేమతో, నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు చేరుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనన్య విషయానికి వస్తే.. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పెద్ద కుమార్తె. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా ఆమె పనిచేస్తున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులోనే స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో తన మొదటి సంస్థను స్థాపించారు. ఇది భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రోఫైనాన్స్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. మరోవైపు అనన్య బిర్లా, జాన్వీ కపూర్‌లు చాలా కాలంగా స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ- ప్రోడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు- ప్రకటించారు. అయితే ఈ బ్రాండ్‌కు జాన్వీ కపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును జాన్వీకి బహుకరించారని టాక్. జాన్వీ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది దేవరతో హిట్టు- అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.



# మోహన్ లాల్ సరసన శోభన

ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో మలయాళ స్టార్ మోహన్ లాల్ విజయం అందుకున్నాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్'. ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు.ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా విడుదల టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మోహన్ లాల్ ఇందులో టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుండగా.. అతడి కారు అనుకోకుండా ఒక సమస్యలో ఇరుక్కుంటుంది. అయితే ఆ సమస్య ఏంటి.. ఆ కారుని వదిలిపెట్టి మోహన్‌లాల్ ఒక్కక్షణం ఎందుకు ఉండలేదు అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656